RNI.No. APTEL/2014/57702

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 11 || సంచిక : 62 || గుంటూరు || బుధవారం, మే 01, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 1.00 || పేజీలు : 12

# ఏపి కూటమి నాయకులు మేనిఫెస్టో విడుదల

కూటమి మేనిఫెస్టోకు కేంద్ర సహకారం మెండుగా ఉంటుంది
మెగా డీఎస్సీ పై మొదటి సంతకం
రూ. 3వేల నిరుద్యోగ భృతి
స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15 వేలు
మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం
దీపం పథకం కింద ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలండర్లు
బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం



అమరావతి ఏప్రిల్ 30 : ఏపీలో జరుగనున్న లోక్‌సభ, శాసనసభ ఎన్నికల సందర్భంగా మంగళవారం కూటమి నాయకులు మేనిఫెస్టో ను విడుదల చేశారు. విజయవాడలోని ఉ ండవల్లిలో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కల్యాణ్ , బీజేపీ తరుఫున సిద్ధార్థ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు,పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. కూటమి మేనిఫెస్టోకు కేంద్ర సహకారం మెండుగా ఉంటుందని ధీమాను వ్యక్తం చేశారు. ముందుగా సూపర్ సిక్స్ తో విడుదల చేసిన మేనిఫెస్టోకు అదనంగా మూడు పార్టీల నాయకుల అభిప్రాయాలను తీసుకుని మరికొన్నింటిని జత పరిచామని వెల్లడించారు. ముఖ్యంగా యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకక నిర్వీర్యం అవుతున్నారని , ప్రజల జీవితాల్లో వెలుగులు రావని , రాష్ట్రాన్ని కాపాడుకోవాలని అందరం కలిశామని తెలిపారు.

మెగా డీఎస్సీ పై మొదటి సంతకం

మెగా డీఎస్సీ పై మొదటి సంతకం, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ , పరిశ్రమల స్థాపనకు వీలుగా పాలసీలు తీసుకొస్తామని అన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు, రూ. 3వేల నిరుద్యోగ భృతి, స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15 వేలు , మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం , దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలండర్లు ఉచితంగా అందజేస్తామని హామీ ఇచ్చారు. షణ్ముక వ్యూహంలో భాగంగా ఇంటింటికి నీరు, మొట్టమొదటిసారిగా రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు, అంకుర సంస్థలకు రూ. 10 లక్షలు సబ్సిడీ, బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామని ప్రకటించారు. అమరావతి రాజధానిని పూర్తిచేస్తామని ప్రకటించారు. 50 సంవత్సరాలు దాటిన బీసీలకు నెలకు రూ. 4 వేలు, జనాభా దామషా ప్రకారం అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. బీసీల కోసం ప్రతి యేట రూ. 10 వేల కోట్లు ఖర్చు చేస్తామని అన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు కూటమి ముందుకు వచ్చిందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. వైసీపీ పాలన లక్షలాది ఎకరాల ప్రజల ఆస్తులు కబ్జా చేశారని, స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చిన రూ. 12 వేల కోట్లును వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించిందని వెల్లడించారు.

# టీడీపీలోకి పోటెత్తిన వలసలు.

– పులివర్తి నాని గెలుపే ధ్యేయమంటున్న నేతలు.



తిరుపతిజిల్లా, చంద్రగిరి ,యర్రావారిపాళెం మార్చ్ 30(వుదయం ప్రతినిధి). మండలంలో తెలుగుదేశం పార్టీలోకి వలసలు పోటెత్తున్నాయి. మంగళవారం నెరబైలు పంచాయితీలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఊటబావులపల్లికి చెందిన హరి, సతీష్, శివ, గురు ప్రసాద్, వెంకటపతి, సి నాగరాజ, సి తేజ, జే.బన్నీ, హరి ప్రసాద్, దేశయ్య, సి.శివ, పి. రవి, సి.దినేష్, యస్.రాజా బీసీ కాలనీకి చెందిన గిరి ప్రసాద్, శివశంకర్, రాజు, రమేష్, నవీన్, చరణ్ కుమార్, సందీప్, రెడ్డి హేమంత్, ప్రసాద్ ఎస్టి కాలనీ కి చెందిన పాపయ్య, వెంకటేష్, ధర్మయ్య, రాశయ్య, మల్లికార్జున, మునీకృష్ణ, ప్రవీణ్, నవీన్. రూరల్ మండలం లో బ్రాహ్మణ పట్టు పంచాయతీ లో వై సి పి కి చెందిన నాయకులు కన్నెప్ప రెడ్డి, కార్తీక్, వెంకటేష్,

మున స్వామి, బాలాజి, సురేష్, వీరయ్య, చెంగల్ రాయలు, మణి, బి సి సెల్ అధ్యక్షుడు ముని కృష్ణారెడ్డి పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పులివర్తి నాని గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు.

# గెలుపు ముంగిట్లో తెలుగుదేశం పార్టీ.

## – ప్రతి చోటా అద్భుత ఆదరణ, విశేష స్పందన.

## – టీడీపీ యువనేత పులివర్తి వినీల్.

తిరుపతి జిల్లా, చంద్రగిరి, ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపు ముంగిట్లో ఉందని, ప్రజల చూపిస్తున్న ఆదరాభిమానాలు చూస్తుంటే భారీ మెజార్టీ ఖాయమని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. మంగళవారం మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తిరుపతి రూరల్ మండలం, పాడిపేట పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ జనసేన బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. వినీల్ ఇంటింటికీ తిరుగుతూ మినీ మేనిఫెస్టో, ఎన్డీయే కూటమి మేనిఫెస్టో లోని అంశాలపై అవగాహన కల్పించారు. ఓటమికి కృంగి పోకుండా గడిచిన 5 ఏళ్లుగా నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న పులివర్తి నానిని భారీ మెజారిటీతో గెలుపించుకుంటామని పాడిపేట పంచాయితీ ప్రజలు వినీల్ కు భరోసా ఇచ్చారు. ఈ 5ఏళ్లలో పరిస్థితులు అధ్వాన్నంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర ధరలు పెరుగుదల, కరెంట్, పెట్రోల్, డీజిల్ ధరలు మోత.. చెత్త పన్ను వంటి వాటితో నిరుపేద, మధ్యతరగతి వర్గాలు నలిగిపోతున్నాయని పులివర్తి వినీల్ అన్నారు. రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, అలాగే చంద్రగిరిలో ఎమ్మెల్యేగా పులివర్తి నాని గారిని గెలిపించుకోవాలని వినీల్ కోరారు.



# ఎమ్మెల్యేగా పులివర్తి నానికి ఒక్క అవకాశం ఇవ్వ 0 డి.

– నాని సోదరి ధనలక్ష్మి.

తిరుపతి జిల్లా, చంద్రగిరి, ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి ): తిరుపతి రూరల్ మండలం లోని మంగళం పంచాయతీ పరిధిలోని పర్యటించిన చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సోదరి ధనలక్ష్మి .మంగళం పంచాయతీ లో పర్యటించి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కర పత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గం లో టీడీపి ఎమ్మెల్యేగా పులివర్తి నాని గెలిస్తే యువతకు, మహిళలకు ఉపాధితో పాటు నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో టీడీపి, జనసేన నాయకులు సురేష్ నాయుడు, రవిచంద్ర, బాలాజి ప్రసాద్, మహేశ్వరి, ఈశ్వరయ్య,గోపినాద్, భాస్కర్ రెడ్డి, నాగరాజు, రామ్మూర్తి యాదవ్,ధర్మా రెడ్డి, రామక్రిష్ణ, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# ఎన్డీయే కూటమి మేనిఫెస్టో అదుర్స్ .

## – టీడీపీ అధికారంలోకి రావడం లాంఛనమే.

## – నెరబైలు,చింతగంట,కమలయ్య గారి పల్లి, యర్ర వారిపాళెం లో పర్యటన.

## – పల్లెనిద్ర కార్యక్రమంలో పులివర్తి నాని.

తిరుపతి జిల్లా, చంద్రగిరి, ఏప్రిల్ 30(వుదయం ప్రతినిది) నేటి అవసరాలు తీరుస్తాం– రేపటి ఆకాంక్షలు నెరవేరుస్తాం అంటూ టీడీపీ, జనసేన, బిజెపి కూటమి మేనిఫెస్టోను రూపొందించారు. సమాజంలోని అన్నివర్గాల అభ్యున్నతి కోసం మరిన్ని కొత్త పథకాలను ఎన్డీఏ కూటమి ఈ రోజు ప్రకటించిందని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. మంగళవారం పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా ఎర్రావారిపాళెం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పులివర్తి నాని మాట్లాడుతూ గతంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను విశేష ఆదరణ లభిస్తోందన్నారు. ఇవాళ పూర్తి స్థాయి మేనిఫెస్టో ప్రకటించిందని అన్నారు. మెగా డీఎస్సీపై మొదటి సంతకం, సామాజిక పింఛన్లు రూ.4 వేలకు పెంపు (2024 ఏప్రిల్ నుంచే వర్తింపు) ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, దివ్యాంగులకు పింఛను రూ.6 వేలకు పెంపు, బీసీలకు 50 ఏళ్లకే రూ.4 వేలు పింఛను, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1,500, యువతకు ఏటా 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేల చొప్పున భృతి, తల్లికి వందనం కింద చదువుకుంటున్న పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలు, రైతులకు ఏడాదికి రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయం, వాలంటీర్ల గౌరవవేతనం రూ.10 వేలకు పెంపు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల ఇంటి స్థలం, నిర్మాణం, ఇసుక ఉచితం.. బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం, ప్రతి ఇంటికీ ఉచిత కుళాయి కనెక్షన్.. స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, భూ హక్కు చట్టం రద్దు.. కరెంటు ఛార్జీలు పెంచబోమని హామీ, చేనేత కార్మికులకు మగ్గం ఉంటే 200.. మర మగ్గాలుంటే 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పెళ్లి కానుక కింద రూ.లక్ష అందజేత.. విదేశీ విద్య పథకం పునరుద్ధరణ, పండుగ కానుకలు మళ్లీ ప్రారంభం.. నాణ్యతలేని మద్యాన్ని అరికట్టి, ధరల నియంత్రణ, ఆక్వారైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పథకాల పునరుద్ధరణ, చేనేతలకు ప్రత్యేక విధానాలు, పథకాలు, ఆలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు రూ.25వేల గౌరవ వేతనం, మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20వేలు ఆర్థిక సాయం.. 217 జీవో రద్దుకు హామీ.. బోట్ల మరమ్మతులకు ఆర్థిక సాయం, స్వర్ణకారులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు, డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు, చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాలు, ఆడపిల్లల విద్యకోసం 'కలలకు రెక్కలు పథకం' ప్రారంభం, ఎంఎస్‌ఎంఈలు, అంకుర సంస్థలకు రూ.10లక్షల రాయితీ, ఎన్డీఏ తెచ్చిన 10శాతం ఈబీసీ రిజర్వేషన్లు అమలు, చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ల కోసం కేంద్రంతో సంప్రదింపులు, బీసీ సబ్‌ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.1.50లక్షల



కోట్లు ఖర్చు, ఉద్యోగుల సీపీఎస్ సమీక్షించి, సరైన పరిష్కార మార్గం, ఔట్‌సోర్సింగ్, అంగన్వాడీ ఉద్యోగులకు న్యాయం, కాపు సంక్షేమం కోసం రూ.15వేల కోట్లు ఖర్చు, ఆదరణ పథకం కింద ఏటా రూ.5వేల కోట్లతో పరికరాలు, అగ్రవర్ణాల్లో ఉండే పేదలకు కూడా న్యాయం, ఇప్పటికే మంజూరు చేసిన స్థలాల్లో ఇళ్లు కట్టించి ఇస్తాం, దోబీ ఘాట్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10శాతం రిజర్వేషన్లు, వడ్డెరలకు క్వారీల్లో 15శాతం రిజర్వేషన్లు. రాయల్టీ, సీనరేజీల్లో మినహాయింపు, జర్నలిస్టులకు అక్రిడేషన్ల విషయంలో కూడా నిర్ణయం, మంచి చేస్తామని హామీ, న్యాయవాదులకు ప్రభుత్వ స్టైఫండ్ కింద రూ.10వేలు, లా అండ్ ఆర్డర్ విషయంలో సరైన నిర్ణయాలు, రాజధానిగా అమరావతి కొనసాగింపు, ప్రతి మండలంలో జనరిక్ మందుల దుకాణాలు, అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం, రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్య బీమా, అందరికీ డిజిటల్ హెల్త్‌కార్డులు, విజయవాడలో హజ్ హౌస్ నిర్మిస్తాం, ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల పథకాలు అద్భుతమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఇక లాభనమే అని పులివర్తి నాని అన్నారు. ప్రతి పథకం అర్హులకు చేరేందుకు నా కృషి చేస్తానని పులివర్తి నాని హామీ ఇచ్చారు.

# సంపాదకీయం

## శ్రామిక విజయానికి చిహ్నం

మే దినోత్సవం కార్మిక ఐక్యతకు సంకేతం. చైతన్యానికి ప్రతిరూపం. చాకిరీకి వ్యతిరేకంగా నినదించిన నేపథ్యం. వేలాది గొంతుకలు ఒక్కటైన సమయం. కార్మిక వర్గ పోరాట పటిమకు నిలువెత్తు నిదర్శనం. ఎనిమిది పని గంటల దినం కోసం పోరాట సందర్భం. ప్రాణ త్యాగాలకు వెరవని వైనం. యాజమాన్యం దిగి వచ్చిన క్రమం. నెరవేరిన కార్మిక లక్ష్యం. కార్మికులు సాధించిన విజయానికి నిలువెత్తు సాక్ష్యం. కొందరు కార్మికుల రక్త తర్పణం తో కార్మిక ప్రపంచానికి ప్రయోజనం చేకూర్చిన నేపథ్యం. 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో పరిమిత పని దినాలను కోరుతూ లక్షలాది మంది కార్మికులు సమ్మె చేశారు. ప్రదర్శనను చెదర గొట్టేందుకు పోలీసులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. మార్కెట్ ప్రాంతమంతా రక్తసిక్తమై కార్మికుల హాహాకారాలతో దద్దరిల్లింది. ఒక పోలీసు సార్జెంట్‌ను హత్య చేశారనే నిరాధార అభియోగంతో కార్మిక నాయకులైన పార్సన్, స్పైన్, ఏంగెల్,ఫిషెలను దారుణంగా ఉరి తీశారు. ఉరికంబ మెక్కిన "స్పైన్" నేను ఉరి తీయబడినంత మాత్రాన ఈ అగ్ని జ్వాల అంతరించదు. "ప్రపంచ కార్మికులారా ఏకంకండి' అని ప్రభోదించాడు. స్పైన్ మరణ నినాదం శ్రామిక జన శంఖారావమై విశ్వవ్యాప్తంగా మార్మోగి శ్రామిక చైతన్యాన్ని రగుల్కొలిపింది. చికాగో అమరవీరుల సంస్మరణ దినంగా చరిత్రకెక్కిన మే 1 మేడే గా నిలిచి పోయింది. ఈ ఉద్యమం ప్రాదేశిక సరిహద్దులు దాటి ప్రపంచంలోని అన్ని దేశాలకు విస్తరించి చివరకు శ్రామిక విజయానికి చిహ్నంగా రోజుకు 8 గంటల పని చట్టబద్ధం చేయబడింది. అదే మేడే కు అంకురార్పణ. 1890 మే 1వ తేదీన అమెరికా కార్మిక సంస్థ (ఎ.ఫ్.ఎల్) ఏటా మే 1 అంతర్జాతీయ కార్మిక సంఘీభావ దినోత్సవంగా జరపాలని సూచించింది. నాటి నుండి నేటి వరకు ఈ మేడే విశ్వవ్యాప్తంగా ఆచరణీయమైంది. ట్రేడ్ యూనియన్లు గాని, పార్లమెంటు గానీ లేని రష్యాలో 1891 మే 1న మార్క్సిస్టులు రహస్యంగా తొలిసారిగా అంతర్జాతీయ కార్మిక సంఘీభావ దినోత్సవం జరిపారు. ఆనాటి నుండి మే దినోత్సవ సంబరం రష్యా కార్మిక వర్గ విప్లవాత్మక సంప్రదాయంగా పరిణమించింది. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో మే డే నాడు యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు చేపట్టేవారు. తరవాతి దశకంలో మే 1ని నాజీల వ్యతిరేక దినోత్సవంగా జరిపేవారు. హిట్లర్ పాలనలో ఆ రోజుని జాతీయ కార్మికుల దినోత్సవంగా జరుపుకునే వారు. ఇటలీలో ముసోల్నీ, స్పెయిన్‌లో జనరల్ ఫ్రాంకోలు మే డే పైన అనేక ఆంక్షలను విధించారు. భారత దేశంలో చికాగో కంటే ముందే కలకత్తాలో కార్మికులు నిర్ణీత పనిగంటల కోసం హౌరా రైల్వేస్టేషన్లో 1862లో సమ్మెచేశారు. అప్పటి వరకు ఆ రైల్వే కార్మికులు గంటలు పనిచేసే వారు. అప్పుడే బెంగాల్ పత్రికల్లో పాలక వర్గానికి చెందిన అధికారులు ఎన్ని గంటలు పని చేస్తారో మేము కూడా అన్ని గంటలే పని చేస్తామని డిమాండ్ చేశారు. కాగా, అది విస్తృత స్థాయిలో ప్రజా పోరుగా మారలేదు.

తొలిసారిగా భారత్‌లో 1923 సంవత్సరంలో మే 1వ తేదీ మద్రాసులో లేబర్ కిసాన్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను జరుపు కున్నారు. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటంతో అప్పటి నుంచే కార్మికవర్గాల్లో చైతన్యం మొదలైంది. ఈ చైతన్యంతో 'మే డే'ను పాటిస్తున్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రమదోపిడీ, అధికంగా పనిచేయించు కోవడం కద్దు. నానాటికీ నిరుద్యోగ రక్కసి విజృంభిస్తున్న నేపథ్యంలో, ఎలాగైనా ఉద్యోగం పొందాలనే తపన, బలహీనత క్రమంలో, ప్రపంచ బ్యాంకు, బహుళజాతి కంపెనీల ఒత్తిళ్ళ ఫలితంగా... కార్మిక చట్టాలు అమలు చేయబోమని పాలకవర్గాలు హామీలిస్తున్నాయి. ఐ.టి.రంగంలో మార్కెట్ శక్తుల ద్వారా శ్రమ దోపిడీ నానాటికీ పెట్రేగి పోతున్నది. అమెరికా కేంద్రంగా వున్న కంపెనీలు... కార్మిక చట్టాలు అమలుకు నిచుకొని మన దేశంలో కంపెనీలు పెడుతూ, పని వేళలకు మించి రాచి రంపాన పెడుతున్నారు. అలా విద్యావంతులైన యువత అధిక జీతాలకు ఆశపడి, కంపెనీల నియంతృత్వ పోకడలకు తలొగ్గి, ఆరోగ్యాలను ఫణంగా పెట్టి, జీవితాలను కొవ్వొత్తుల్లా కరిగించు కుంటున్నారు. కార్మిక చట్టాలను ఐ.టి. రంగంలో అమలుకై పోరాటం అత్యంత అవసరం, అనివార్యం. ఇక అసంఘటితరంగం. గురించి చెప్పాల్సిన అవసరం లేదు. కాంట్రాక్టు, పార్ట్‌టైం, ఔట్ సోర్సింగ్‌లోను ఉద్యోగులకు ఏ కార్మిక చట్టాల నియమాలు వర్తించవు.

శతాబ్ద కాలం నాటి పరిస్థితులే పునరావృతం అవుతున్న వేళ...ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా... అలనాటి కార్మికవర్గ చైతన్యం మళ్లీ రావాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# దేశ ప్రగతి రథచక్రాలు కార్మిక-శ్రామిక వర్గాలే...!



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రాచీన కాలంలో కార్మిక కర్షక లోకం వసంతోత్సవంగా నిర్వహించుకునే 'మే డే'ను 01 మే రోజున 'అంతర్జాతీయ కార్మిక దినం'గా లేదా 'కార్మిక దినం'గా పాటించిన ఆనవాయితీగా వస్తున్నది. 01 మే 1886న చికాగోలో 3 లక్షల కార్మికులతో జరిగిన శ్రామికలోకపు ప్రతిఘటన ఉద్యమం హింసాత్మకంగా మారడం, అనేక రోజులు కొనసాగడం జరిగింది. 04 మే 1886 రోజున 'హేమార్కెట్ అఫైర్స్' దుర్ఘటన (పోలీస్ కాల్పుల్లో 11 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోతారు) స్మారకార్థం 'మే డే' నిర్వహించుట జరుగుతున్నది. 1889లో పారిస్‌లో జరిగిన అంతర్జాతీయ మార్క్సిస్ట్ సోషలిస్ట్ కాంగ్రేస్ తీర్మానం ప్రకారం కార్మిక దినం నిర్వహించుటకు నిర్ణయించారు. కార్మిక ఉద్యమ ఫలితంగా రోజుకు 12 – 16 గంటల పనికి బదులుగా 8 గంటలు మాత్రమే ఉండాలనే నియమం అమలులోకి వచ్చింది. అమెరికా, జర్మనీ, ఫ్రాన్సు, ఇంగ్లాండ్ దేశాల్లో ప్రారంభమైన మే డే ఉత్సవాలు నేడు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు అనుసరించుట జరిగింది. ప్రతి ఏటా రష్యాలోని మాస్కో రెడ్ స్క్వేర్ కూడలిలో మే డే ఉత్సవాలు పెద్ద ఎత్తున జరుగుతాయి.

**తొలి ఎర్ర జెండా ఎగిరేసిన మే డే:**

భారతదేశంలోని మద్రాస్‌లో 'సింగరవెలార్' నాయకత్వంలో 'హిందుస్థాన్ లేబర్ కిసాన్ పార్టీ' ఆధ్వర్యంలో 01 మే 1923న తొలి సారి ఎర్ర జెండా ఎగరేసి 'మే డే' నిర్వహించారు. ఇండియాలో 01 మే రోజున ప్రభుత్వ సెలవు దినంగా మే డే నిర్వహించుట జరుగుతున్నది. మన దేశంలో మే డే రోజున కార్మిక శ్రామిక వర్గాల సభలు, సమావేశాలు, ఎర్ర జెండాలు చేతబూని కార్మికపు హక్కుల కోసం ర్యాలీలు నిర్వహిస్తూ, అమూల్య సేవలు అందించిన కార్మికులను సన్మానించడం, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన కార్మికులకు నివాళులు అర్పించడం ఆనవాయితీగా వస్తున్నది. మన దేశంలో 'మే డే' ఉత్సవాలను హిందీలో 'కామ్గర్ దిన్' లేదా 'శ్రామిక్ దివస్', మరాటీలో 'కామ్గర్ దివస్', తమిళంలో 'ఉజైపలార్ దినం'గా నిర్వహిస్తారు. 01 మే 1960 రోజున బొంబాయ్ రాష్ట్రం భాషా ప్రాతిపదికగా విభజింపబడి మహారాష్ట్ర, గుజరాత్‌లు ఏర్పడ్డాయి. దీనికి గుర్తుగా 01 మే రోజున 'మహారాష్ట్ర డే', 'గుజరాత్ డే'లను ఘనంగా నిర్వహిస్తారు.

**ప్రపంచ కార్మిక వేదిక మే డే:**

ప్రపంచదేశాలన్నీ మే డే ఉత్సవాలను వేరు వేరు రోజుల్లో ఘనంగా తమదైన రీతిలో నిర్వహిస్తుంటాయి. వివిధ దేశాలు 'మే డే' ఉత్సవాలను విలక్షణంగా, వైవిధ్య భరితంగా నిర్వహిస్తారు. కొన్ని ప్రాంతాల్లో మే డే రోజు ఉదయం కురిసే మంచుతో ముఖం కడుక్కవడం జరుగుతుంది. బ్రిటన్‌లో వసంత రుతు ఆగమన ఉత్సవంగా మే డే జరుపుకుంటారు. మే డే రోజు ఉదయం వేళలో పిల్లలను పాదరక్షలు లేకుండా నడిపించడం అనే సాంప్రదాయం కూడా ఉన్నది. చెట్ల కొమ్మలకు పలు వర్ణాల రిబ్బన్స్, పుష్పాలను అలంకరిస్తారు. కొన్ని దేశాల్లో టర్నిప్ మొక్కలను నాటడం, చేపలు పట్టడం, తేనెటీగల పెంపకం దారులు తేనెటీగలను కదిలిస్తారు.

**దేశ ప్రగతి రథ చక్రాలు:**

శ్రామిక లోకం కండలు పిండి చేస్తేనే, మనందరికీ ఆధునిక జీవితం సులభతరం అవుతున్నదని మరువరాదు. గత రెండు ఏండ్లుగా ప్రపంచవ్యాప్తంగా కమ్మిన కరోనా చీకట్లలో అన్ని వర్గాల ప్రజలు నలుగుతూనే ఉన్నారు. లాక్‌డౌన్, కర్ఫ్యూ, పలు ఆంక్షల నడుమ బడుగులు, శ్రామికవర్గాలు, కార్మిక సమాజపు పూట గడవడం గగనం అయ్యింది. మహానగరాల్లోని వలసదారులు తమ పాదాలను మండు వేసవి నిప్పుల మీద మోపుతూ తమ ఊళ్ళకు కన్నీళ్లను దిగమింగుతూ పయనం కావడం, నరకయాతన పడడం మనమింకా మరిచి పోలేదు. కార్మిక కర్షక శ్రామిక లోకం పని దొరక్క, కరోనా క్రమశిక్షణ పాటిస్తూ కుటుంబాలను పోషించడం కష్టం అయ్యింది. కోవిడ్–19 దుష్ప్రభావం అన్ని వర్గాల ప్రజలపై పడినప్పటికీ కార్మిక శ్రామిక లోకపు ధీనులపై అధికంగా పడింది.

**పరి'శ్రమ'లోనే శ్రమ ఉంది:**

ప్రపంచంలో ఏ మూలన ఏ దుర్ఘటన జరిగినా తొలి దెబ్బ మాత్రం పేద బడుగు బలహీన వర్గాల బతుకుల మీద మాత్రమే పడడం జరుతున్నది. కార్మికులు లేనిదే ప్రగతిరథం సాగదు, పరిశ్రమలు కదలవు. పరి'శ్రమ'లోనే శ్రామికుడి 'శ్రమ' దాగి ఉన్నది. దేశ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అభివృద్ధి మొత్తం కార్మికుల కండరాల మీదనే ఆధారపడి ఉంటుంది. శ్రామిక వర్గాలే వ్యవసాయ, పారిశ్రామిక పురోగతికి పుణాదులుగా నిలబడి చేమటోడ్చుతారు. శ్రామికలోకం చల్లగా ఉంటేనే సమాజం సర్వతోముఖాభివృద్ధి చెందినట్లుగా ప్రమాణీకరించాలి. దేశ ప్రతిరథానికి కార్మికులే చక్రాలు, శ్రామికుల చెమట చుక్కలే ఇంధనాలుగా నిలుస్తున్నాయి.

దేశాభివృద్ధిలో కార్మిక, కర్షక, శ్రామిక వర్గాల కృషి అనన్యసామాన్యం. కార్మిక, కార్షక, శ్రామిక లోకాన్ని కళ్ళల్లో పెట్టుకొని చూసుకుంటూ, వారి కళ్ళల్లో ఆనంద భాష్పాలను ఆవిష్కరిద్దాం.

# ముక్తి దాయకం... పుష్కర స్నానం

మేషే గంగా వృషే రేవా మిథునేతు సరస్వతీ కర్కటే యమునా ప్రోక్తా సింహే గోదావరీ స్మృతా కన్యాయాం కృష్ణవేణీచ కావేరీ ధటకే స్మృతా వృశ్చికే తామ్రపర్ణీచ చాపే పుష్కర వాహినీ మకరే తుంగభద్రాచ కుంభే సింధునదీ స్మృతా మీనే ప్రణీతా నదీచ గురోస్సంక్రమణే స్మృతా పుష్కరాఖ్యా మునీనాంహి బుధై స్మృతా....."దేవగురువగు బృహస్పతి మేష రాశిలో ఉన్నప్పుడు గంగానదికి, వృషభరాశిలో ఉన్నప్పుడు నర్మదా నదికి, మిథున రాశిలో ఉన్నప్పుడు సరస్వతీ నదికి, కర్కాటక రాశిలో ఉన్నప్పుడు యమునా నదికి, సింహరాశిలో ఉన్నప్పుడు గోదావరి నదికి, కన్యారాశిలో ఉన్నప్పుడు కృష్ణా నదికి, తులారాశిలో ఉన్నప్పుడు కావేరి నదికి, వృశ్చిక రాశిలో ఉన్నప్పుడు తామ్రపర్ణి నదికి, ధనూరాశిలో ఉన్నప్పుడు బ్రహ్మపుత్రకు, మకర రాశిలో ఉన్నప్పుడు తుంగభద్రా నదికి, కుంభ రాశిలో ఉన్నప్పుడు సింధు నదికి, మీన రాశిలో ఉన్నప్పుడు ప్రణీతా నదికి, పుష్కరాలు చెప్పబడ్డాయి. పుష్కరం అనగా జల స్వరూపం జలాది దేవతగా సమస్త తీర్థములకు నెలవై ఉండి తీర్థరాజు అను పేరుతో లోక కళ్యాణ కారకు డైనట్లు శాస్త్రములు తెలుపు తున్నాయి. పూర్వము తుందిలుడనే బ్రహ్మణోత్తముడు మహేశ్వరుని గూర్చి తపస్సు చేసి తన అష్ట–మూర్తులతో ఒకటైన జల స్వరూపముతో పుష్కరుడు అను నామముతో పరమ శివుని ఐక్యమై ఉండుటకు వరము పొంది, పరమే శ్వరుని సాయుజ్యము పొంది ఉండగా బ్రహ్మదేవుడు సృష్టిని శక్తివంతము చేయుటకై శివుని వరముతో ఆ పుష్కరుని స్వీకరించి, తన కమండలము నందు ఉంచుకొని సృష్టి కార్యం నిర్వహిస్తుండగా, బృహస్పతి బ్రహ్మను వేడుకొని ఆ పుష్కరుని తన వెంట ఉండుటకై వరమును కోరెను. గ్రహాధి పత్యమును, ముక్కోటి దేవతలకు గురువుగాను ఆపుష్కరుని సన్నిదిని శక్తి వంతుడై యుండునట్లు కొరుకొనగా పుష్కరుడు బ్రహ్మను వీడి రాకకు సమ్మతించక పోగా బ్రహ్మదేవుడు, ఆ పుష్కరుని కోరికపై ముక్కోటి దేవతలతో మూడున్నర కోట్ల తీర్థములతో, మహర్షులతో, ఆ పుష్కరుని వెంట ఉండి, బృహస్పతి, ఆయా రాసులలో (మేషాది రాసులలో) చరించు చున్నప్పుడు ఆయా నదులకు (మేషేచ – గంగా) అను సూత్రాను సారం పుష్కరాలు నిర్వహిస్తారు.

ప్రతి నదికి ప్రతి పన్నెండు సంవత్సరాలకు ఒకసారి పన్నెండు రోజులపాటు పుష్కరాలను ఎంతో వైభవంగా నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా 2024 మే 1 బుధవారం మధ్యాహ్నం 12.56గంటలకు దేవగురు బృహస్పతి వృషభ రాశి యందు ప్రవేశించినది ముదలు మే 12 ఆదివారం వరకు నర్మదా నది పుష్కరాలు నిర్వహిస్తారు."రేవా తీరే తప: కుర్యాత్ మరణం జాహ్నవి తటేదానం దద్యాత్ కురుక్షేత్రే గౌతమీమ్యాం త్రిత యం పరం""రేవా నది తీరాన తపస్సు చేస్తే ముక్తి. గంగా తీరాన మరణం ముక్తి. కురుక్షేత్రంలో దానం ముక్తి. గోదావరిలో స్నానం చేస్తే ఈ మూడు పుణ్యాలు లభిస్తాయి." అని పై శ్లోకానికి అర్థం. నర్మదను మహానదంగా చెప్పడం ప్రసిద్ధి. తూర్పున పూర్వపు కళింగ దేశము, ప్రస్తుతం మధ్యప్రదేశ్ రాష్ట్రములో షాహెూల్ జిల్లా కేంద్రంగా పడమట భాగమున 'అమరకంటక్' అనే పర్వతం నర్మదా నది జన్మస్థానము. అమర కంటక్ సముద్రమట్టానికి సుమారు 3495 అడుగుల ఎత్తున ఉంది. ఇక్కడ అతి ప్రధానమైనది నర్మదాదేవి ఆలయం. ఈ ఆలయానికి అనుకొనే ఒక చిన్న కొలను ఉంది. ఈ కొలనులో నీరు నిరంతరమూ ఊరుతూ ఉంటుంది. ఇలా ఊరుతున్న నీటిలో నుంచి నర్మదానది ప్రభవించి ముందుకు సాగుతుంది. ఇలా పడమరగా ప్రవహించిన నర్మద సుమారు 33 కి. మీ. దూరంలో 70 అడుగుల ఎత్తు నుంచి జలపాతంలాగ క్రిందికి దూకుతుంది. దీనికి 'కపిలధార' అని పేరు. కపిలమహర్షి ఇచ్చట తపస్సు చేసుకుంటూ ఉండేవారట. కొంచెం దూరంలో నర్మదానది మరొక జలపాతంవలె పుడుతూ ఉంటుంది. ఇక్కడ ఈ నది పాలవలె తెల్లగా నురుగులు తేలుతూ ఉంటుంది. అందువల్ల దీనిని 'దుగ్ధధార' అని పిలుస్తారు. నర్మదానది జన్మస్థలం అని చెప్పబడే కోనేరు నుంచి మరికొంత దూరంలో మరొక చిన్నకుండం ఉన్నది. దీనిని సోన్ / ముధా/ (సోమోద్భవ) మేఖల కన్యన (ఝహీలా) నదులు కూడా పుట్టినవి. సోన్, ముధాకు దక్షిణంగా కొద్ది దూరంలో భృగుమండలం ఉంది. పూర్వం ఈ స్థలంలో భృగుమహర్షి తపస్సు చేసుకుంటూ ఉండేవారట. ఆయన కమండలంలో నుండి, ఒక చిన్నధార ఉద్భవించగా దానిని 'కరగంగ' అని పిలుస్తారు. మధ్యప్రదేశ్లోని



'అమరకంటక్' పర్వతం నుండి పుట్టిన నర్మద గుజరాత్లోని 'కచ్సింధు శాఖ'లోని అరేబియా సముద్రంలో కలియుచున్నది. శోణ, నర్మద, ఝహీలా అనే మూడు నదులు ఒకే ప్రదేశంలో అమరకంటక్ వద్ద పుట్టినవి. నర్మదానది విశేషమేమంటే అన్ని నదులు తూర్పు దిశగా ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తుంటే, ఈ నర్మదా నది మాత్రం పశ్చిమంగా ప్రవహించి అరేబియా సముద్రంలో కలుస్తుంది. పూర్వం బ్రహ్మకల్పంలో పుష్కర నదులలో రెండవదైన నర్మద శివుని శరీరం నుండి వచ్చిన స్వేదబిందువులు (చెమట) ద్వారా పుట్టినదని పురాణాల ద్వారా తెలుస్తోంది. ప్రథమంలో దీనిని 'రుద్రకన్య'గా పిలువబడింది. ఈ నది ఏనాడు ఎండిపోవడం జరగదని భక్తుల విశ్వాసం. హరివంశంలో వివరించిన ప్రకారం నర్మద చంద్రుని పుత్రికగాను, పురుకుత్సుని భార్యగాను వర్ణించారు. నర్మదను మహానదంగా పిలువడం ప్రసిద్ధి. నర్మదానది రెండు యోజనముల వెడల్పు గల ప్రవాహంతో నూరు యోజనములు ప్రవహించుచున్నది. కూర్మ పురాణాన్ననుసరించి మార్కండేయుడు పూర్వము ధర్మరాజుకి చెప్పినది అమరకంటక్ పర్వతమందు మహత్తరమైన అరువది వేల తీర్థాలున్నవన్నట్లు తెలియజేస్తాడు. మత్స్యపురాణాన్ననుసరించి నర్మదానదీ తీరమున యంత్రేశ్వర, మేఘనాధ, ఆమ్రీ, తకేశ్వర, గాణేశ్వర, కుండ ప్రబృతి మొదలైన మహత్తరమైన తీర్థములున్నట్లు తెలుస్తున్నది. నర్మదానదికి చెందిన తీర్థములలో ఓంకార, కపిలా, సంగమ, అమరెవ తీర్థములు స్మరించినంతనే పాపములు నశించి అఖండ పుణ్యము కలుగునని విశ్వాసం. స్నాన యోగ్యమైన పుణ్య క్షేత్రాలు నాగేశ్వరం, ఓంకారేశ్వర్, అమరేశ్వర్, జబ్బల్పూర్, బరూచ్, హెూసుంగాబాద్ మొదలైనవి. నర్మదానదీ తీరక్షేత్రాలలో ప్రధానమైనవి అమరకంటక్, ఓంకారం, అమరేశ్వరం, జబ్బల్పూర్, బరూచ్, హెసుంగాబాద్, అంకలేశ్వర్ దగ్గర నాగేశ్వర్ ప్రధానమైన క్షేత్రాలు. నర్మదకు మరోపేరు రేవానది. రేవానది (సిప్రానది) తీరంలో శివుని జ్యోతిర్లింగ క్షేత్రమైన మహాకాళేశ్వరం మధ్యప్రదేశ్లో ఉజ్జయినిలో ఉన్నది. ఇదే కాకుండా ప్రసిద్ధి చెందిన దాదాపు యాభై క్షేత్రాలలో ఓంకారేశ్వర్, కాళేశ్వర్, మార్కండేశ్వర్, జమదగ్నేశ్వర్, పాతాళేశ్వర్, అంబుధేశ్వర్, హరణేశ్వర్, బలేశ్వర్, శాండిల్యేశ్వర్ మొదలైన పేర్లతో అనేక శివాలయాలే కాకుండా, రామాలయాలు కూడా ప్రసిద్ధినొందినవి.

# మత్తులో భవిత చిత్తు!

పాకిస్తాన్ పడవలో రవాణా అవుతున్న 600 కోట్ల రూపాయల విలువ చేసే మాదక ద్రవ్యాలను భారతీయ కోస్టుగార్డు గుజరాత్ తీర సమీపాన స్వాధీనం చేసుకుందన్న వార్త.. దాయాది దేశం తన డ్రగ్ మార్కెట్ కు భారత్ ను ఏ విధంగా కేంద్రంగా చేసుకుందో కళ్ళకు కడుతోంది. వాస్తవానికి పాకిస్తాన్ నుంచి మాదక ద్రవ్యాలు భారత్ కు రవాణా అవుతూ మార్గమధ్యంలో పట్టుబడిన ఉదంతం ఇదే మొదటిది కాదు. అయితే పొరుగుదేశం మన పోలీసులు, నావికాదళాల కన్నుగప్పి ఇప్పటివరకూ ఎంత పెద్ద మొత్తంలో డ్రగ్సును భారత్ కు చేరవేసిందనేదే ఆందోళన కలిగించే అంశం.

ఒకవైపు ఉగ్రవాదులను, మరోవైపు మాదకద్రవ్యాలను చేరవేస్తూ భారత్ ను అస్థిరపరిచేందుకు దశాబ్దకాలంగా పాక్ చేయని ప్రయత్నమంటూ లేదు. ఒక అంచనా ప్రకారం మన దేశంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేందుకు పరాయి దేశం ఎంత ఖర్చు చేస్తోందో అంతే ఖర్చును మాదకద్రవ్యాలను చేరవేసేందుకు కూడా చేస్తోంది. భారత ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను దెబ్బతీసేందుకు పాకిస్తాన్ చేస్తున్న ఈ కుట్రలను భగ్నం చేసేందుకు భారత్ శతవిధాలా పోరాడుతున్నా, ఏదో ఒక మూలనుంచి మన దేశానికి మాదకద్రవ్యాలు చేరుతూనే ఉన్నాయి. ఆర్థిక సరళీకృత విధానాల అమలు మొదలయ్యాక అపారమైన మానవ వనరులకు పుట్టినిల్లుగా పేరొందిన భారత్ లో వ్యాపార అవకాశాలకోసం ప్రపంచ దేశాలన్నీ ఎగబడ్డాయి. అయితే సానుకూల దృక్పథంతో ఆలోచించే గుణం ఏకోశానా లేని దాయాది దేశం, ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని భారత్ లో మాదకద్రవ్యాల చేరవేతకు తెరతీసింది. ప్రపంచంలోనే ఓపియం (నల్లమందు)ను అధికంగా సాగు చేసే మయన్మార్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలకు సమీపంలో ఉండటం కూడా భారత్ కు శాపంగా పరిణమించిందనడంలో సందేహం లేదు.

ఆఫ్ఘన్ లో సాగయ్యే ఓపియంను పాకిస్తాన్ హెరాయిన్ గా మార్చి ఇండియాలోకి అక్రమంగా రవాణా చేస్తోంది. మయన్మార్ లోని షా, కచిన్ రాష్ట్రాలలో తయారయ్యే హెరాయిన్, మెథాంఫెటమైన్ డ్రగ్స్ ను భారత్ లోకి అక్రమంగా రవాణా చేసేందుకు స్థానిక తిరుగుబాటు ముఠాలను చైనా ప్రోత్సహిస్తోంది. నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో అంచనాల ప్రకారం భారతదేశానికి అక్రమంగా రవాణా అవుతున్న డ్రగ్స్ లో 70 శాతం అరేబియా మహా సముద్రం, బంగాళాఖాతం ద్వారా చేరుతున్నాయి. గత దశాబ్దకాలంగా భారతదేశంలోకి డ్రగ్స్ అక్రమ రవాణా పెరిగింది. దాంతోపాటే వినియోగమూ ఇంతింతలయ్యింది. డ్రగ్స్ కు బానిసలవుతున్నవారిలో యువతదే సింహభాగం. జాతికి వెన్నుదన్నులా నిలవవలసిన యువతరం డ్రగ్స్ కు అలవాటుపడి, మత్తులో జోగాడుతోంది.

భారత్ ను టార్గెట్ గా చేసుకుని ముప్పేట సాగుతున్న ఈ కుట్రలను తిప్పికొట్టేందుకు దాదాపు నాలుగు దశాబ్దాల క్రితమే పటిష్టమైన నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్ స్టాన్సస్ చట్టం రూపొందింది. డ్రగ్స్ ను మన దేశంలోకి రవాణా చేసేందుకు అక్రమార్కులు ఎప్పటికప్పుడు అనుసరించే సరికొత్త వ్యూహాలను అడ్డుకునేందుకు వీలుగా ఈ చట్టాన్ని మూడుసార్లు సవరించారు కూడా. అయితే చట్టాలు ఎంత పటిష్ఠంగా రూపొందినా, వాటిని పకడ్బందీగా అమలు చేసే వ్యవస్థలు ఎంత బలంగా ఉన్నా సమాజంలో చైతన్యం రానిదే మాదకద్రవ్యాలను అరికట్టడం అసాధ్యం. ఎందుకంటే వీటికి అలవాటుపడినవారు అవి లేకుండా ఉండలేని పరిస్థితి ఏర్పడుతుంది.

అందువల్ల వాటికోసం అడ్డదారులు వెతుక్కుంటూ ఉంటారు. కాబట్టి, మాదకద్రవ్యాల వినియోగం గురించి, వాటివల్ల కలిగే నష్టాల గురించి ఊరూవాడా అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేయడం ముఖ్యం. విద్యార్థుల పాఠ్యాంశాలలోనూ ఇదొక భాగం కావాలసిన అవసరం ఉంది. మాదకద్రవ్యాల అక్రమ రవాణా భారత్ నే కాకుండా అంతర్జాతీయంగా అన్ని దేశాలనూ అతలాకుతలం చేస్తోంది. సమాచార బదలీ, సమన్వయంతో డ్రగ్స్ అక్రమ రవాణా ముఠాల ఆటకట్టించేందుకు దేశాల మధ్య సహాయ సహకారాలు పెంపొందాలి.

సరిహద్దులు, తీర ప్రాంతాల వద్ద గస్తీని పటుతరం చేయడం, నిరంతర నిఘా ఉంచడం వంటి చర్యలవల్ల మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపే అవకాశం ఉంటుంది. డ్రగ్స్ కు అలవాటుపడిన వారిని ఆ దురలవాటునుంచి మాన్పించేందుకు ప్రస్తుతం అక్కడక్కడ ఉన్న కౌన్సెలింగ్ కేంద్రాలు ఏమాత్రం చాలవనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతున్న నేపథ్యంలో వీటి సంఖ్యను పెంచాలి. డ్రగ్స్ అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సమాచారం అందించేలా పౌరులను చైతన్యం చేయడం కూడా అత్యంత ఆవశ్యకం.

## గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడిని పరామర్శ.



ఖానాపురం ,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపెట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏడెల్లి రమేష్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స అనంతరం తిరిగి ఇంటికి వచ్చిన ఎస్సీ సెల్ అధ్యక్షుడిని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పొదుపుగంటి మధుసూదన్ రావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, సీనియర్ నాయకుడు బిక్కి మురళి తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులుతో కలిసి వెళ్లి గాయపడ్డ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడిని పరామర్శించి మనోధైర్యం కల్పించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ లాల్ సాహెబ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చెడిపాక వినోద్ కుమార్, నాయకులు చాంద్ పాషా, గిరగాని నర్సయ్య, గట్ల సుదర్శన్, చెడిపాక రామస్వామి, సింగు రాజయ్య, బండి ప్రభాకర్, జుట్టు యాకుబ్ అలి, బత్తిని శ్రీను, కృష్ణ, బొల్లం ఎల్లయ్య, బొర్ర మల్లేశం, చెడిపాక యాకయ్య, యూత్ నాయకులు చెడిపాక రాధకృష్ణ, గారే రవికుమార్, బోల్లం హరీష్, ప్రవీణ్, వినయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి.



హైదరాబాద్,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని గెలిపించాలని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మోపతయ్య అన్నారు. ఈ రోజు లింగాల మండలంలో నాయకులతో కలిసి రాయవరం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు పెంచుతామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవిని గెలిపించాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం కేంద్రంలో కాంగ్రెస్ ను గెలిపించుకుందాం

### కూసుమంచి రోడ్ షో లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి



పాలేరు ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి): ప్రజా సంక్షేమ పాలన కోసం కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందాం అని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క , రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి భారీ విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం కూసుమంచి లో నిర్వహించిన రోడ్ షో లో ప్రసంగించారు. మత, ప్రాంత విద్వేషాలు రెచ్చగొట్టే బీజేపీని, ఆ పార్టీ తో అంటకాగుతున్న బీ ఆర్ ఎస్ కు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. ఆరు గ్యారంటీ లలో ఐదు అమలవుతున్నాయని, ఎవరికీ ఇబ్బంది రానీయమని అన్నారు. ప్రతి పేద రైతుకి రైతుబంధుని వారి అకౌంట్లో పడేలా చేసింది కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలని పక్కాగా నెరవేరుస్తున్నామని, కేంద్రంలో పఅధికారంలోకి వచ్చాక ఆచరణలో చూపుతామన్నారు. పదేళ్లు పాలించిన కేసీఆర్ అంతా నిర్వీర్యం చేసి. ఇప్పు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడు అని విమర్శించారు. రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి మాట్లాడుతూ..: ఖమ్మం అంటేనే కాంగ్రెస్ జిల్లా అని అన్నారు. బీ ఆర్ఎస్, బీ జేపీ లకు బుద్ధి చెప్పేలా మన ఫలితం ఉండాలని కోరారు. లికాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి మాట్లాడుతూ..: అందరికీ అందుబాటులో ఉండి పాలన సాగిస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకురాలు మద్దినేనీ స్వర్ణకుమారీ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి ఉద్యోగాల్లో ఒత్తిడి ప్రమాదకరమైనది

### - లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి






హైదరాబాద్,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): వృత్తి, ఉద్యోగ ఉపాధుల్లో ప్రతి ఒక్కరు తెలియకుండానే శారీరక, మానసిక ఒత్తిడులకు లోనవుతారని, ఇలాంటి ఒత్తిడి హద్దులు దాటితే ప్రమాదకరంగా, కొన్ని సందర్భాల్లో ప్రాణాంతకం కూడా అవుతుందని అందరూ గమనించి తమ జీవనశైలి, ఆలోచనా ప్రవృత్తులను మార్చుకోవాలని ప్రముఖ శిక్షకులు, కవి, రచయిత, కాలమిస్ట్, విశ్రాంత ప్రిన్సిపల్ లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు స్థానిక తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ సమావేశ మందిరంలో విద్యుత్ శాఖ ఎన్‌పిడిసిఎల్ ఓఎన్ఎం స్థాయి ఉద్యోగులకు నిర్వహించిన ఓరియంటేషన్ శిక్షణాతరగతుల్లో "వృత్తిపరమైన ఒత్తిడి నిర్వహణ" అనబడే అంశం పట్ల మాట్లాడుతూ ఒవర్ టైమ్, ఉద్యోగాలకు కావలసిన స్కిల్స్ కొరవడడం, అధికారుల వేధింపులు, సంస్థ ఆచార వ్యవహారాలు, కార్యాలయంలో వసతుల కొరత, పనిలో వచ్చే మార్పులు, సర్వీసుకు సంబంధించిన సమస్యలను పరిష్కరించకపోవడం, మానవ సంబంధాల్లో బలహీనతలు లాంటివి మానసిక ఎత్తిడికి ఊతం ఇస్తున్నాయని వివరించారు. పనిలో శ్రద్ధ, మంచి పోషకాహారం, చెడు అలవాట్లకు దూరంగా ఉండడం, క్రమశిక్షణాయుత జీవనశైలి అలవర్చుకోవడం, దినచర్యను పాటించడం, శారీరక వ్యాయామం చేయడం, కార్యాలయంలో సమయపాలన పాటించడం, ఆశావహ ధోరిణి కలిగి ఉండడం లాంటి పలు అంశాలు ఒత్తిడిని తగ్గిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ గంగాధర్, డిఈ టెక్నికల్ విజయేందర్ రెడ్డి, పర్సనల్ ఆఫీసర్ చంద్రయ్య, ఏడి సాయినేని నరెందర్, అధికారులు, 150 మంది విద్యుత్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షోకు భారీగా బిఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలి.

### మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య.



ఖానాపురం ,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): నేడు (బుధవారం) సాయంత్రం మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని పార్లమెంటు అభ్యర్థి ఎంపీ మాలత్ కవిత గెలుపు కోసం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిర్వహించే భారీ రోడ్ షోకు మండలంలోని 20 గ్రామపంచాయతీల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేణులు అధిక సంఖ్యలో సకాలంలో తరలిరావాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## పదవ తరగతి మెరిసిన నిర్మల్ జిల్లా వాసి



నిర్మల్ జిల్లా ,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): ఈరోజు ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నిర్మల్ జిల్లాలోని పేద కుటుంబంలో జన్మించిన దోమకొండ రాజేందర్ రాజశ్రీ ల కుమార్తె అయిన వైష్ణవి చదువుపై చిన్నప్పటి నుంచి ఆసక్తిగా చదివి ఇటీవల ప్రకటించిన పదోతరగతి పరీక్ష ఫలితాలలో 10 జిపిఏకు 9.8 జిపిఏ సాధించింది దీనికి కుటుంబ సభ్యులు, బంధువులు,స్కూల్ అధ్యాపకులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం.

### అదనపు ఎస్పీ వినోద్ కుమార్



జగిత్యాల ఏప్రిల్ 30( వుదయం ప్రతినిధి): విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందిన పి చి అర్ ఎస్.ఐ వి. రమేష్ నీ అదనపు ఎస్పీ వినోద్ కుమార్ శాలువా , పూల మాలలతో. ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసినారు. మంగళవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన అదనపు ఎస్పీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. సుమారు 41 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఎస్.ఐ రమేష్ గారి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. ఈ కార్యక్రమంలో అర్ ఐ జానీమియ, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రఫిక్ ఖన్, అర్ ఎస్ ఐ లు కృష్ణ,వినోద్ రెడ్డి ,పి చి అర్ (సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు....

### అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు........



హైదరాబాద్,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఐపీఎస్.,(ఐజి) గారు ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-05-2024 నుండి 01-06-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. %అజూఎ%,188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు

**డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి గారు తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల నమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-05-2024 నుండి 01-06-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. ipc 188 హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి



హైదరాబాద్,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): అధికారులకు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా ఎల్లప్పుడూ అండగా ఉంటాం : పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో పనిచేసిన నలుగురు ఎస్ఐ లు టి. విక్టర్ 1981 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 42 సంవత్సరాల ఆరు నెలల సర్వీస్, ఎన్. సురేందర్ 1983 బ్యాచ్ కానిస్టేబుల్ గా ఎంపికై 40 సంవత్సరాల 9 నెలల సర్వీస్, టి. గంగరాజు గౌడ్ 1983 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 40 సంవత్సరాల తొమ్మిది నెలల సర్వీస్,ఎన్ .లింగాన్న 1989 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 35 సంవత్సరాల ఒక నెల సర్వీస్ పోలీసు శాఖ లో అమూల్యమైన సేవలు అందించి ఈరోజు పదవి విరమణ సందర్భంగా సీపీ గారి కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు ఏర్పాటు చేసి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) గారు పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపి గారు మాట్లాడుతూ... పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగణాంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయని, పదవి విరమణ పొందుతున్న నలుగురు ఎస్ఐ గార్లు పోలీసు శాఖలో కానిస్టేబుల్ గా ,హెడ్ కానిస్టేబుల్ గా, ఏ.ఎస్.ఐగా, ఎస్.ఐగా పదోన్నతి పొంది సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి 40 సంవత్సరాల పై చిలుకు సర్వీస్ పూర్తి చేసుకుని చేసిన సేవను మరువమని, పోలీస్ శాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వర్తించి, ప్రజా రక్షణ కోసం వీరు పోలీస్ శాఖకు చేసిన సేవలు ఎంతో అభినందనీయమని సిపి గారు అన్నారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి డ్యూటీలు చేసినారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. పదవీ విరమణ పొందిన ఎస్ఐ లకు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీకు ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏ ఆర్ ఏసీపీ సురేంద్ర, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ బుద్దె స్వామి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు రమేష్ బాబు, ప్రేమ్ కుమార్, ఏఓ అశోక్ కుమార్, సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు పిలుపుతో రాజకీయాల్లోకి వచ్చా..



ఖమ్మం ఏప్రిల్ 30( వుదయం ప్రతినిధి):ఎన్టీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన తనను జిల్లా ప్రజలు ఎంపీగా గెలిపించారని బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి నామ నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం కేసీఆర్ బస్సుయాత్రలో ఆయన మాట్లాడుతూ. తెలంగాణకు నీళ్లు, నిధుల కోసం పార్లమెంట్లో కొట్లాడానని, లోక్సభలో తెలంగాణ బిల్లు పెడితే తొలి ఓటు వేసింది తానేనని గుర్తుచేశారు.

తెలంగాణ గొంతుక పార్లమెంట్లో వినిపించాలంటే తనను మరో మారు ఆశీర్వదించాలని కోరారు.

# పిలిస్తే పలుకుతా ... ఎంపీ అభ్యర్ది నామ



ఖమ్మం ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి):బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఆటోవాలాగామారారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం ఖమ్మం పాత బస్టాండ్ కు పోయి ప్రయాణీకులను, ఆటోవాలా లను కలిసి, ఓట్లు అభ్యర్థిం చారు. పిలిస్తే పలుకు తాను ..మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, అండగా ఉండి అదుకుంటాను..మీ వాడిని మీలో ఒకడిని... ఆశీర్వదించండటూ నామ గారు వారితో మమేకమయ్యా రు. మీ అందరి ఆశీర్వాదంతో రెండు సార్లు మంచి మెజార్టీతో గెలిచి పార్లమెంట్ కు వెళ్లి కేంద్రంతో కొట్లాడి ఎంతో అభివృద్ధి చేశాను.. మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా అక్కడే చిన్న చిన్న వ్యాపారాలు చేసు కుంటున్న రోజువారీ కార్మికులను కూడా కలిసి ఓట్లు అభ్యర్ధించారు- ఆటోవాలాగా నామ. ఈ సందర్భంగా నామ గారు స్వయంగా ఆటో నడిపి వారితో ఏకమయ్యరు. ఆటో డ్రైవర్లు ఆత్మీయంగా పలకరించి, నామకు మద్దతు తెలిపారు. అనంతరం నామ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చాతగాని తనం వల్ల నేడు ఆటో డ్రైవర్లు పనులు లేక పూట గడవక నానా అవస్థపడుతున్నారని ఆటో డ్రైవర్లు నామ గారితో గోస పడ్డారు. ఈ సందర్భంగా డ్రైవర్లు తమ సమస్యలను నామ గారికి వివరించి, ఆవేదన వ్యక్తంచేశారు. కుటుంబాలు గడవక కొంతమంది ఆత్మహత్య లకు పాల్పడడం తనను ఎంతగానో కలచివేసిందని నామ పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో ఎలా ఉండేది.. ఇప్పుడెలా ఉందని అన్నారు. తనను మంచి మెజార్టీతో గెలిపించి, కేసీఆర్ కు మద్దతుగా నిలవాలని నామ కోరారు. ఈ కార్యక్రమంలో దేరంగుల బ్రహ్మ%శీ% , గోడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, చిత్తారు సింహాద్రి యాదవ్, మోరంపూడి ప్రసాద్, నామ రామారావు, నామ భవ్య తేజ, సాయిరాం, నల్లమోతు కోటేశ్వరరావు, ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు సందీప్, సుబ్బారావు, వెంకటేష్, పుల్లారావు తదితరులతో పాటు తాళ్లూరి హరీష్, చీకటి రాంబాబు, సరిపూడి గోపీ సందేశ్, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

## సర్వేలన్నీ మనకే అనుకూలం.



ఖమ్మం ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి):కేసీఆర్ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నివాసంలో సోమవారం రాత్రి బస చేయగా, ఖమ్మం జిల్లా నేతలతో సమీక్షించారు. లోక్సభ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ సునామీ ఖాయమని, 12 ఎంపీ సీట్లు గెలవబోతున్నామని కేసీఆర్ తెలిపారు. ఖమ్మం సీటు గెలుస్తున్నామని, మిగతా పార్టీల అభ్యర్థుల కంటే నామ ముందంజలో ఉన్నట్లు సర్వే రిపోర్టు చెబుతున్నాయని పేర్కొన్నారు. నేతలంతా కష్టపడి పని చేస్తే మంచి మెజార్టీ వస్తుందని దిశానిర్దేశం చేశారు.

## ఏబీవీపీ నేతల దాడి గర్హనీయం



ఖమ్మం ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి):కేయూలో సెక్యులర్ రైటర్స్ ఫోరం ఆధ్వర్యాన జరిగిన లౌకిక శక్తుల, రచయితల సమావేశంపై ఏబీవీపీకి చెందిన నాయకులు దాడి చేయడం గర్హనీయమని, దీనిని ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఖండించాలని సీపీఐ(ఎంఎల్) మాస్లైన్ నాయకులు ఆవుల అశోక్, టి. ఝాన్సీ కోరారు. అనేక భావజాలాలపై చర్చించే ప్రజాస్వామిక వాదులపై దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. భిన్న భావజాలంపై స్వేచ్ఛా యుతమైన చర్చలను ఆహ్వానించాలే తప్ప దాడుల చేయడం సరికాదని తెలిపారు.

## ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి







జగిత్యాల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఎల్లమ్మ పట్నాలు కార్యక్రమానికి హాజరై ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన భారత రాష్ట్ర సమితి పార్టీ నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి తో పాటు జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఎమ్మెల్సీఎల్ రమణ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మాజీ మంత్రి రాజేశం గౌడ్ మాజీ మార్క్ పేడ్ చైర్మన్ లోక బాపురెడ్డి

## ఎస్ఎస్సి ఫలితాలలో 90శాతం పైన ఉత్తీర్ణత సాధించిన మండల విద్యార్థులు



జన్నారం,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి) ఎస్ఎస్సి ఫలితాలలో మండల విద్యార్థులు 92.37 శాతంతో ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓ విజయ్ కుమార్ పేర్కొన్నారు.మార్చ్ నెలలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షల ఫలితాలు మంగళవారం రోజున ఉదయం విడుదలయ్యాయి. మండలం నుండి 616 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 569 మంది విద్యార్థులు 92.37 శాతంతో ఉత్తీర్ణత సాధించారని అన్నారు.బాదంపెల్లి,చింతగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారని ,కిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న రాథోడ్ ఈశ్వర్ 10 జిపిఏ సాధించారని తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల నుండి పది జీపీఏ సాధించిన విద్యార్థులను ఎంఈఓ అభినందించారు.

## కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా జిల్లా శంకర్



మునుగోడు, ఏప్రిల్ 30, (వుదయం ప్రతినిధి): మునుగోడు నియోజకవర్గ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్లకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కోఆర్డినేటర్ కుమార్ మారేపల్లి, మర్రిగూడ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిల్లా శంకర్ ఇతర మండలాల సోషల్ మీడియా కోఆర్డినేటర్లు ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. లోక్ సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారని ఈ సందర్భంగా జిల్లా శంకర్ తెలిపారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం ప్రచారం

చాంద్రాయణగుట్ట, ,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): హైదరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ విజయం కోసం ఆ పార్టీ చాంద్రాయణగుట్ట నియోజకవర్గం సీనియర్ నాయకురాలు చెన్నయ్య గారి సరిత స్థానికంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ అభివృద్ధి బీఆర్ఎస్ హయాంలోనే జరిగిందని ఓటర్లకు వివరించారు.

## నరసింహపురం సెక్షన్‌లోని కాచారం గ్రామంలోని మధిర పరిధిలోని వన్యప్రాణి వేటగానిపై కేసు నమోదు.

మధిర ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి):మధిర పరిధిలోని నరసింహపురం సెక్షన్లో కాచవరం గ్రామానికి చెందిన వ్యక్తి వన్యప్రాణులను వేటాడుతున్నారని సమాచారంతో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఒక వ్యక్తి ఇంటిపై నిర్వహించి లిరెండు కేజీల కనుజు మాంసాన్నిలి స్వాధీనం చేసుకున్నట్లు డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ ఖమ్మం సిద్ధార్థ విక్రమ్ సింగ్ IFS స్థానిక ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ నందు ఇచ్చిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు.నేరగాడు వలలను ఉపయోగించి రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో అడవి జంతువుల అక్రమ వేటాడినట్లు తెలియజేశారు. భీమవరం రిజర్వ్ ఫారెస్ట్, కాచారం ( V ) మరియు నిందితుడి మార్తా శ్రీను, S/o. వెంకటేశ్వర్లు, వయస్సు: 50 సంవత్సరాలు, కుల.బిసి, ముధిరాజ్, ఆర్/ఓ. కచర (వి), ఏర్రుపాలెం (ఎం), ఖమ్మం జిల్లా ఇంటి వద్దఅటవీ బృందం S .విజయ లక్ష్మి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, మధిరఎల్డబ్ల్యూ2: ఎస్.కొండారెడ్డి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, నరసింహపురం ఎల్డబ్ల్యూ3: పి.శ్రీనివాసరావు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, కాచారం మరియు రేంజ్ సిబ్బంది. %ఽ% మధిర రేంజ్ ఫారెస్ట్ ప్రొటెక్షన్ వాచర్స్.సీనియర్ అధికారుల నుంచి విశ్వసనీయ సమాచారం అందుకున్న ఫారెస్ట్ రేంజ్ అధికారి మధిర నేతృత్వంలోని బృందం ఖమ్మం జిల్లా ఏర్రుపాలెం (ఎం) నరసింహపురం సెక్షన్ నరసింహాపురం మండలం కాచారం గ్రామంలోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో అక్రమంగా వన్యప్రాణులను వేటాడేందుకు వచ్చిన వేటగాళ్లను పట్టుకునేందుకు వెళ్లింది. .కేసు యొక్క సంక్షిప్త వాస్తవాలు క్రింది విధంగా ఉన్నాయి:28.04.2024న 23.00 గంటల సమయంలో విశ్వసనీయ సమాచారం మేరకు ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎస్.విజయలక్ష్మి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీ ఎస్.కొండారెడ్డి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కాచారం ఇతర సిబ్బందితో కలిసి నరసింహపురం కాచారం గ్రామంలోని కాచారం బీట్‌లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు.

ఏర్రుపాలెం (ఎం) ప్రాంతంలో సుమారు 2 కిలోల కనుజు (సాంబార్) మాంసం కనుగొనబడింది మరియు దొరికిన వలలు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్యల నిమిత్తం నిందితుడిని గౌరవ మేజిస్ట్రేట్ ముందు పర్చనున్నట్లు డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ విక్రమ్ సింగ్ IFS తెలియజేశారు.

## రేషన్ డీలర్లచే ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన తహసీల్దార్



జన్నారం,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి) మండల రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని జన్నారం తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ప్రారంభించారు.స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సోమవారం రోజున మధ్యాహ్నం తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల నుండి మండల కేంద్రానికి ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు వేసవికాలం దృష్ట్యా దాహార్తిని తీర్చేందుకు రేషన్ డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందంటూ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి,డిటి రామ్మోహన్, సీనియర్ అసిస్టెంట్ సందేశ్, తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది,డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,రమేష్,డీలర్లు గుండా రమేష్,పల్లె శ్రీధర్ వాణి,శ్రీనివాస్,వేండ్లగూడ రెడ్డి పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ కి 16 ఎంపీలను బహుమతిగా ఇవ్వాలి

**మాజీ శాసన మండలి సభ్యులు మోహన్ రెడ్డి పూల రవీందర్**



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 30( వుదయం ప్రతినిధి) ప్రస్తుతం జరగబోయే లోక్ సభ ఎన్నికలలో 16 మంది కాంగ్రెస్ ఎంపీలను గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని మాజీ శాసన మండలి సభ్యులు మోహన్ రెడ్డి, పూల రవీందర్ రెడ్డి, మాజీ పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెరి వెంకట్ రెడ్డి లు అన్నారు. జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ అభ్యర్థి చల్లా.వంశీచంద్ రెడ్డి తో పాటు మరో 15 మంది కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను గెలిపించి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి సమ న్యాయం జరుగుతుందని, ఆగస్టు పదిహేనవ తేది నాటికి, రుణమాఫీ జరుగుతుందని వారు అన్నారు. ప్రభుత్వం వచ్చిన వంద రోజులలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్రహ్మాండమైన పరిపాలన సాగిస్తున్నారని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ ల సమస్యలు పరిష్కారం అవుతాయని, ముఖ్యంగా రానున్న పే రివిజన్ కమిషన్ లో సుమారు నలభై శాతం ఫిట్ మెంట్ పి.ఆర్.సి ఇప్పించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. రెండు డి ఏ లు చెల్లించాలని రేవంత్ రెడ్డి దృష్టికి తెచ్చామని ఆయన తెలిపారు.ఎన్నికలు అయిన తర్వాత కూడా మొదటి తేదీనే ఉద్యోగులకు జీతభత్యాలు చెల్లిస్తుందని, ఉద్యోగులు ఉపాధ్యాయుల వేతనాల నుండి సుమారు ఒక శాతం మినహాయించి అనారోగ్యం అయినప్పుడు కార్పొరేటర్ స్థాయి ఆసుపత్రులలో నగదు రహిత వైద్య సౌకర్యాలు అందజేయుట గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చామని వారు తెలిపారు. ఉపాధ్యాయులకు టెట్ తో సంబంధం లేకుండా పదోన్నతులుఇప్పించుటకుప్రభుత్వంతో చర్చించామని పరిస్థితి ఆశాజనకంగా ఉందని తెలిపారు. ఉపాధ్యాయులకు సర్విస్ రూల్స్ విడుదల చేయించి,మండల విద్యాధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు, గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ లందరికి పదోన్నతులు ఇవ్వాలని ముఖ్యమంత్రి తో చర్చించినట్లు తెలిపారు.తద్వారా విద్యాశాఖ బలోపేతం అయి, విద్యా ప్రమాణాలు పెరుగుతాయని వారు తెలిపారు. 317 జీవో ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ఉద్యోగస్తుల ఇబ్బందులను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మంత్రులతో కమిషన్ వేసిందని తప్పకుండ న్యాయం చేస్తుందని ఆశభావం వ్యక్తం చేశారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థులైన మహబూబ్ నగర్ నుండి చల్లా వంశీచంద్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు నుండి రవి మల్లు కి ఓటేసి గెలిపించాల్సిందిగా వారు కోరారు. ఈ సమావేశంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు, మనోహర్ ప్రసాద్ గౌడ్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు వకీల్ సంతోష్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి సలీం, తదితరులు పాల్గొన్నారు.

## రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం

కూకట్‌పల్లి, ,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపిహెచ్బీ కాలనీలో మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కుమార్తె డాక్టర్ మౌనిక రెడ్డితో కలిసి స్థానిక కార్పొరేటర్ శిరీష బాబురావు సోమవారం ప్రచారం నిర్వహించారు. కేపిహెచ్బి కాలనీలోని 2వ, 3వ రోడ్లలో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

## స్వేచ్ఛ న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు పోటీ అభ్యర్థులు సహకరించాలి.



ఖమ్మం, ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి):స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు, పోటీ అభ్యర్థులు సహకరించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ పరిశీలకులు చరణ్ జీత్ సింగ్, వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి, శంకర ఆనంద్ మిశ్రా లతో కలిసి రాజకీయ పార్టీలు, పోటీ అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా పాటించాలన్నారు. డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణ కు నిఘా పెట్టినట్లు ఆయన తెలిపారు. ఇవిఎం ల ప్రిపరేషన్, గుర్తుల లోడింగ్ లలో, స్ట్రాంగ్ రూం లను తెరిచేప్పుడు పోటీచేయు అభ్యర్థులు పాల్గొనాలన్నారు. పోలింగ్ ఏజంట్ల నియామకం చేయాలన్నారు. ఎక్కడైనా, ఏ పోలింగ్ కేంద్రాల్లోనైనా ఉద్రిక్తత చోటుచేసుంటుందని సందేహం ఉంటే సమాచారం ఇవ్వాలన్నారు. ఓటర్ హెల్ప్ లైన్, సువిధ యాప్, ఇఎంఎస్ పోర్టల్ లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలీస్ పరిశీలకులు చరణ్ జీత్ సింగ్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణకు అన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, సమస్యలు సృష్టించే వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ టీములు క్రియాశీలకంగా పనిచేస్తాయన్నారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 7 అసెంబ్లీ సెగ్మెంట్ల లో 1896 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. మొత్తం 1631039 మంది ఓటర్లు ఉన్నట్లు, పోలింగ్ కేంద్రాల్లో మార్పులు వుండవన్నారు. ఓటర్లలో క్రొత్తగా చేర్పులు, తొలగింపులు వుండవన్నారు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీ ఇంటింటికి చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులు కేవలం సమాచారం కొరకు మాత్రమే నని, వెంట గుర్తింపు కార్డు తప్పనిసరి వెంట తీసుకెళ్లేలా ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల్లో 35 మంది అభ్యర్థులు, నోటా తో కలిపి 36 అవుతున్నందున 3 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతాయన్నారు. అదనపు బ్యాలెట్ యూనిట్ల కొరకు ఎన్నికల సంఘాన్ని కోరినట్లు, యూనిట్లు రాగానే, సమాచారం ఇస్తామని, మొదటి స్థాయి తనిఖీ తదుపరి ర్యా%శీ%డమైజేషన్ చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. మే 3 నుండి పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్ చేపట్టనున్నట్లు, షెడ్యూల్ ముందస్తుగా అభ్యర్థులకు తెలపనున్నట్లు ఆయన తెలిపారు. గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థుల నేర చరితను దినపత్రికల్లో తప్పనిసరిగా ప్రచురించాలన్నారు. ప్రచార సంబంధ అన్ని రకాల అనుమతులకు సువిధ ద్వారా ఆన్లైన్ ద్వారా 48 గంటల ముందస్తు గా దరఖాస్తు చేయాలన్నారు. సి-విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, ఉల్లంఘనలపై సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. సమావేశంలో వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ, ఎన్నికల ఖర్చు విషయమై ఖాతా పుస్తకాలు నిర్వహించాలన్నారు. ఎన్నికలో 95 లక్షల ఖర్చు పరిమితి ఉన్నట్లు దీనికి లోబడి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు ఖర్చు వివరాలు సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్, పార్లమెంట్ పోటీ అభ్యర్థులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫెయిల్ విద్యార్థులు కలత చెందవద్దు.

**-12%ష్ట్ర% ఫెయిల్ అయిన మనోజ్ కుమార్ ఐపీఎస్ అధికారిగా ఎలా మారాడు.**
**-గొప్ప వాళ్ళ జీవితాలు ఆదర్శంగా తీసుకోవాలి.**
**-ఈ పరీక్ష ఫలితాలే జీవితం కాదు.**
**-విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవద్దు.**
**-సిఐ భూక్య రవికుమార్**



బయ్యారం,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): గార్ల-బయ్యారం సర్కిల్ పరిధిలో విద్యార్థిని, విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో పదోతరగతి పరీక్షల ఫలితాలు మంగళవారం వచ్చిన సందర్భంగా పదో తరగతిలో ఫెయిల్ అయ్యామని కలత చెందవద్దని,ఆ కలతతో ఆత్మహత్యల వరకు దారి తీయవద్దని విద్యార్థి విద్యార్థులకు సీఐ రవికుమార్ తెలిపారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సమాజంలో అందరూ విద్యార్థులు అన్నీ పరీక్షలలో పాస్ కాలేరని ఉదాహరణకు పేదరికం నుండి ఐపీఎస్‌గా ఎదిగిన మనోజ్ కుమార్ శర్మ.12%ష్ట్ర% ఫెయిల్ అయిన అతడు ఐపీఎస్ అధికారిగా ఎలా మారాడు.అనేది మనం ఆదర్శంగా తీసుకుంటే పదో తరగతిలో ఫెయిల్ కావడం మీ మేధస్సుకు ఒక చిన్న పరీక్షా అంతే.దీనిని చిన్న పొరపాటుగా స్వీకరించాలని,చదువుపై ధ్యాస పెట్టి మరోసారి ప్రయత్నం చేయాలి కాని,కుంగిపోవద్దని విద్యార్థులకు హితవు పలికారు.చనిపోతే మనిషి జీవితానికి సార్థకత ఉండదని, జీవితంలో గెలుపు, ఓటములు సహజమని అన్నారు.ఒక ఓటమి వంద విజయాలకు నాంధి అని అన్నారు.ఎవరు విద్యార్థులు అసహనంతో ఆత్మహత్య లో వైపు ఆలోచించి వద్దని తెలిపారు.మండలంలో పదవతరగతి పాస్ అయిన, ఫెయిల్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## న్యూ లక్ష్మీపురం కేజీబీవీ లో 100 శాతం ఉత్తీర్ణత.

**స్పెషల్ ఆఫీసర్ బి.ఇందిరా**



బయ్యారం ,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): న్యూ లక్ష్మీపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 40 మంది విద్యార్థినులకు గాను 40 మంది పాస్ అయ్యి 100% రిజల్ట్స్ ను సాధించినట్లు ఎస్ఓ ఇందిర తెలిపారు.మొదటి స్థానంలో ఇద్దరు బి.హారిక 8.8, జి.ప్రణవి 8.8 రెండవ స్థానంలో ఇద్దరు బి.నాగేశ్వరి 8.7, వి.రేమ శ్రీ 8.7, మూడవ స్థానంలో జే అనుష్క 8.3, బి.ఝాన్సి 8.3, కె.పల్లవి 8.3, కె శ్రావణి 8.3 జి పి ఏ తో కస్తూర్బా పాఠశాల టాపర్ గా నిలిచారు.అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిరా మాట్లాడుతూ వందకి వంద శాతం ఉత్తీర్ణత తో అంచలంచలుగా రిజల్ట్ పెరుగుతున్నందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు.అలాగే ప్రత్యేక తరగతులతో ప్రతి ఒక్క విద్యార్థిని పై ప్రత్యేక దృష్టి సారించి అందరూ మంచి మార్కులతో పాస్ అవ్వడమే లక్ష్యంగా ఎంతో కష్ట పడ్డ విద్యార్థునులను, టీచర్లను మరియు విద్యార్థుల తల్లి దండ్రులు అభినంధించారు.

## పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు

### మంత్రి శ్రీధర్ బాబు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి) పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన వారు నిరాశకు గురికాకుండా తిరిగి మళ్ళీ ప్రయత్నించి విజయం సాధించాలి అని మీరు చదువే చదువు సమాజానికి సమాజ అభివృద్ధికి ఉపయోగపడేలా చదవాలని మంత్రి సూచించారు ఉన్నతమైన చదువులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని దేశ భవిష్యత్ ఈనాటి విద్యార్థిని విద్యార్థులపై ఆధారపడి ఉందని మీ తల్లీ తండ్రులు మీపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు

## అత్యధిక మెజారిటీ కోసం ప్రతిఒక్క కార్యకర్త కృషి చేయాలి...

### : ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30,(వుదయం ప్రతినిధి ),మే 2, 6, 9వ తేదీలలో జరగనున్న మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం, రోడ్ షో లను విజయవంతం చేయడం కోసం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో 130 డివిజన్ సూరారం సాయిబాబా నగర్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థికి అత్యధిక మెజారిటీ ఇచ్చే విధంగా ప్రతిఒక్క కార్యకర్త పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ శోభ రాణి, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి సునీతమ్మను భారీ మెజారిటీ తో గెలిపించండి...

### : కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30,(వుదయం ప్రతినిధి ),మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రగతి నగర్ అంబీర్ చెరువు లేక్, నిజాంపేట్ ఎన్టీఆర్ పార్క్ లో వాక్ విత్ వాకర్స్ కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి వాకర్స్ తో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకొని ఆ సమస్యలకు సంబంధించిన అధికారులతో మాట్లాడుతూ సమస్యలకు పరిష్కారం తెలపడం జరిగింది. మీ సమస్యలన్నిటికీ త్వరలోనే పరిష్కారం దొరుకుతుందని కాంగ్రెస్ అభ్యర్థి సునీతమ్మకు ఓటేసి గెలిపించుకొని సమస్యలు లేకుండా చేద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కొలన్ శ్రీనివాస్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి ఇంటికి బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం ఎమ్మార్పీఎస్ ప్రచారం

పరకాల, ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి) : పరకాల మండలం కామారెడ్డి పల్లె పోచారం గ్రామాలలోని మాదిగ కాలనీలో మందకృష్ణ మాదిగ ఆదేశం మేరకు ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు ప్రతి ఇంటి ఇంటికి బిజెపి బలపరిచిన అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాదిగలకు ప్రాధాన్యం ఇవ్వని పార్టీలను బొంద పెట్టాలని బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులను మాదిగ కాలనీలకు రానివ్వకుండా అడ్డుకోవాలని మాదిగలను కేవలం ఓటు బ్యాంకు గానే వాడుకొని మాదిగలను మోసం చేస్తున్న పార్టీలను భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. నిన్నటి రోజు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సామాజిక ఉద్యమాల పితామహుడు కృష్ణ మాదిగ పట్ల మాట్లాడిన మాటలని ఒక్కసారి పునర్ ఆలోచన చేసుకోవాలని గుర్తు చేశారు. మీ పార్టీ కార్యకర్త లనే మీరు గుర్తుపట్టలేని పరిస్థితిలో ఉన్నారని కాంగ్రెస్ కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు కాస్త గుర్తు ఆలోచించుకొని మనసు ఆజ్ఞలో పెట్టుకొని మాట్లాడాలని అలాగే మందకృష్ణ మాదిగ ఎవరికి ఏజెంట్ గతంలో మీరు ఏ పార్టీతో పొత్తు పెట్టుకుని టిడిపిలో గెలుపొందారు ఈరోజు కాంగ్రెస్ పార్టీలో ఉండి ఓటమి భయంతోనే బిఆర్ఎస్ బిజెపి కార్యకర్తలను బలవంతంగా చేర్చుకుంటూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారం మూడు నెలల్లో ఆరు గ్యారంటీల్ని అమలు చేస్తానని 6 నెలల్లో మిగతా పార్టీల ఎమ్మెల్యేలను ఎంపీలను కొనుగోలుచేసే పనిలో ఉన్నటువంటి మీరు మాదిగల పట్ల మొసలి కన్నీరు కారవడం విడ్డూరంగా ఉంది మీ కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఎన్ని ఎమ్మెల్యే స్థానాల కేటాయించింది ఎన్ని మంత్రు పదవులు ఇచ్చింది ఎన్ని ఎంపీ సీట్లు కేటాయించింది ఎన్ని నామినేటెడ్ పదవులు



కేటాయించింది అనే విషయాన్ని ఒక్కసారి గుర్తు చేసుకోండి మీరు కూడా కాంగ్రెస్ పార్టీలో మాదిగల ఓట్లపై గెలిచి మీకు వ్యతిరేకంగా వివిధ పార్టీలో పనిచేసిన నాయకులను మీకు పరిపాలించడం చేతకాక పంచన చేర్చుకొని ఈరోజు మీరేదో మీ సొంత పలుకుబడి మీద గెలిచాను అనుకొని నీలుగుతున్నారు కేవలం కాంగ్రెస్ పార్టీపై మాదిగలకు ఉన్నటువంటి సానుభూతి ఓట్లతోనే గెలిచారు అనే విషయాన్ని మరిచిపోవద్దని అలాగే కడియం శ్రీహరి మాదిగల అస్తిత్వాన్ని దెబ్బతీసే కుట్ర చేస్తున్న వ్యక్తిని ఈరోజు మీరు పార్టీలో చేర్చుకొని ఎంపీ టికెట్ వారి కూతురు కడియం కావ్య కు ఇప్పించడమే కాకుండా మాదిగలను అవమానపరిచినందుకు మాదిగలు మీకు తప్పకుండా ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్తారని హెచ్చరిస్తూ గతంలో మీరు రేవంత్ రెడ్డి గారు కడియం శ్రీహరి మీరు టిడిపి పార్టీ ఎమ్మెల్యేలుగా ఎన్డీఏ కూటమిలో భాగస్వాములే కదా ఈ రోజు బిజెపి పార్టీ మీకు ఎందుకు వ్యతిరేకమైందో ప్రజలకు వివరణ ఇవ్వాలని అలాగే మీ కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎలక్షన్ల తర్వాత కుప్పకూలుతుందనే విషయాన్ని గమనించు కొండి

పరకాల ఎమ్మెల్యే ఒక్కసారి చరిత్రను తిరిగి చదువుకోవాలని 135 సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ 120 సంవత్సరాలు అధికారంలో ఉంది హిందూ వాదాన్ని మనువాదాన్ని పెంచి పోషించింది ఎవరు నాటి గాంధీ అగ్రవర్ణాల వాళ్ళకి ఓటు హక్కు ఓటు హక్కు పరిపాలించే హక్కు మాకే దక్కాలి అని బలహీన వర్గాల ప్రజలను వెట్టి చాకిరి పేరుతో దేవదాసుల పేరుతో వితంతువుల పేరుతో అంటరాని వాళు ళ గా మమ్మల్ని అవహేళన చేస్తూ ఊరికి దూరంగా నివసించేలా చేసిన మనువాదులు ఎవరు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు ఓటు హక్కు స్వేచ్ఛ స్వతంత్రులుగా జీవించే హక్కు కావాలని కోరినప్పుడు వ్యతిరేకించింది ఎవరు ఎవరితో అసమానతలు అవమానాలు అణిచివేతలు ఎదుర్కొన్నారు ఏ పార్టీకి వ్యతిరేకంగా బాబా సాహెబ్ అంబేద్కర్ గారు వ్యతిరేకించింది ఎవరిని, తను చేస్తున్న ఉద్యమాన్ని నీరుగారిచే ప్రయత్నం చేసి ఎవరు ,ఎస్సీ ఎస్టీలకు రిజర్వుడు స్థానాలు కల్పించాలని సైమాన్ కమిషన్కు లేఖ రాస్తే ఆనాడు మహాత్మా గాంధీ గారు ఆమరణ దీక్షకు దిగింది మీ కాంగ్రెస్ పార్టీ ద్వారా కాదని గుర్తు చేస్తున్నాను ఎస్సీ ఎస్టీలకు రిజర్వు స్థానాలు కానీ ఓటు హక్కు గాని స్త్రీలకు ఓటు హక్కు గాని కల్పించడం అంటే నా ఆత్మహత్యతో సమానమని ఆనాడు మహాత్మా గాంధీ దీక్షకు దిగింది నిజం కాదా అన్నగారిన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని ధిక్కరించి ఎదిరించి ప్రజలను చైతన్య పరుస్తూ అనేక ఉద్యమాలు నడిపిన బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఆశయాలను కొనసాగించే నేటితరం అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ అని గుర్తు చేస్తూ ఆనాడు బిజెపి పార్టీ పుట్టిందా అది మీకు తెలియదా ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలిపారు ఖబర్దార్ మాదిగ వ్యతిరేక ద్రోహుల్లారా మా మాదిగలు అంబేద్కర్ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని గాంధీ కుటుంబ వారసుల నీచ సంస్కృతి చరిత్రను ఏనాడో చదివారని విషయాన్ని మరిచిపోవద్దని నాటి గాంధీ వారసులే మీరు అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి లిలిఏకు శంకర్ మాదిగలి హెచ్చరించారు ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ఎంఎస్ఎఫ్ నాయకులు తిక్క శీను మాదిగ బొచ్చు ప్రశాంత్ మాదిగ మారపల్లి అజయ్ మాదిగ పాల్గొన్నారు

## ఖమ్మంలో గులాబీ గర్జన...

**– రైతుబంధు వస్తుందా...!!**

**రైతు రుణమాఫీ అయ్యిందా....!!!**

**దళిత బంధు ఆగిపోయిందా...!!!**

**– కరెంటు కష్టాలు మొదలయ్యాయా...!!!**

**– జిల్లా వాసి.. జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే నామాల అఖండ మెజారిటీతో గెలిపించండి.**

**– రాబోయే హంగు పార్లమెంటులో నామా మంత్రి గా జిల్లాకు మరింత సేవ చేస్తాడు.**

**– అన్ని పథకాలు అమలు కావాలంటే బీఆర్ఎస్ ను గెలిపించాలి.**



ఖమ్మం ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి):ఖమ్మం రోడ్ షోలో బీఆర్ఎస్ అదినేత కేసీఆర్ కాంగ్రెస్, బీజేపీలపై విమర్శలతో గర్జించారు. గోదావరి నీటిని తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు ఎత్తుకపోతనని ప్రధాని మోదీ చెప్తుంటే తెలంగాలు బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నిం చారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు నోరు తెరవడం లేదని నిలదీ కారు ఖమ్మం రడ్ షోలో బీఆర్ఎస్ అధినేత కేసీ ఆర్ కాంగ్రెస్, బీజేపీలపై విమర్శల వర్షం కుడిపిం చారు. గోదావరి నీటిని తమిళనాడు, కర్ణాలక రాష్ట్రాలకు ఎత్తుకపోతనని ప్రధాని మోడీ చెప్తుంటే తెలంగాణ బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మన సమస్యలపై మాట్లాడని ఈ దద్దమ్మలు మనకెందుకు అని మండిపడ్డారు. ఖమ్మం రోడ్ షోలో ఆయన మాట్లాదారు. బీజేపీ నుంచి ఇక్కడ ఒక కేంద్ర మంత్రి ఉన్నడు. ముగ్గురు ఎంపీలు ఇన్నరు. బీజేపీ పార్టీ ఉంది. ప్రధాని సరేంద్రమోడీ క్లియర్గా ఒక మాట చెప్తున్నడు. గోదావరి నదిని నేను ఎత్తుకుని పోతా.. తమిళనా దుకు, కర్ణాలకడు ఇస్త అంటున్నడు. అంత మాట అంబుటే ఒక్కడన్న మాట్లాడుతున్నడా..? కేంద్ర మంత్రి కిషన్రెడ్డి మాట్లాడుతున్నడా..? ముఖ్యను రాత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నడా..? మరి మన హక్కుల గురించి, మన సమస్యల గురించి మాట్లా రని ఈ దద్దమ్మలు మనకు ఎందుకు..?" అని కేసీఆర్ ప్రశ్నించారు. మనకు ఉన్న ఒకే ఒక్క ఆశ గోదావరి, ఖమ్మం జిల్లాలో గత 75 ఏండ్ల స్వతం త్ర భారతదేశంలో ఎవరూ ఆలోచన చేయలే. కృష్ణా నదిలో నీళ్లు తగ్గినప్పుడల్లా మన వంటలు ఎండి పోతున్నయ్. ఖమ్మం జిల్లా ఇబ్బందులు కాశ్వతంగా తీరాలని బ్రహ్మాండంగా దుమ్ముగూడెం ప్రాంతంలో సీతారామా ప్రాజెక్టును చదుతున్నం. 37 టీఎంసీల ప్రాజెక్టు అది అది పూర్తయితే ఖమ్మం జిల్లాలో ఒక ఇంచుకు లోటు లేకుండా వ్యవసాయానికి నీళ్లు వచ్చే ప్రాజెక్టు అది అట్లాం టివి పైన ఇచ్చంపల్లి దగ్గర ప్రాజెక్టు కట్టి నేను కర్ణాటకకు, తమిళనాడుకు నీళ్లు తీసుకుపోతనంటే ఎందుకు వీళ్లు మాట్లాడుతలేదు..? ఇయ్యాల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు నోరు తెరువ ర%శీ% లేదు' అని కేసీఆర్ నిలచేశారు. ఈ సారి కేంద్రంలో సంకీర్ణమే.. ఈసా అరునూరైనా కేంద్రంలోనే సంకీర్ణమే అని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ యస్ అధినేత కేసీఆర్ అన్నారు. బీజేపీకి 200 సీట్లు లోపే వస్తాయని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణాలో 12 సీట్లు గెలవబోతుందని స్పష్టం చేశారు ఖమ్మంలో పోటీచేస్తున్న నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం ఖమ్మం వచ్చిన కేసీఆర్ కు అపూర్వ స్వాగతం లభించింది. కాల్వ ఒడ్డు నుంచి మయూరి సెంటర్, ఇస్సు స్టాండ్ వైరా రోడ్ మీదగా అంబేద్కర్ సెంటర్ వరకు రోడ్ షోలో కేసీఆర్ ప్రజలకు అభివాదం చేస్తూ జోష్ తో పాల్గొన్నారు. అంబేద్కర్ సెంబర్లో ప్రజల సుద్దేశించి ప్రసంగించారు. గోదావరి జలాలను ప్రసంగించారు.మోడీ తమిళనాడు, కర్ణాటక తరలించేందుకు ప్రయత్ని స్తున్న కేంద్ర మంత్రి కిషన్రెడ్డి, ముఖ్యము. రాత్రి రేవంత్ రెడ్డి దద్దమ్మల్లా నోరుమూసుకున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కరెంటు కోతల గురిం చి నేను ట్విట్ చేస్తే విద్యుత్ మంత్రి భట్టి విక్రమా రక్త కాదు కాదు వట్టి విక్రమార్క నేను అబద్దలు అడుతున్నానని అహంకార పూరితంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దొల్లడి తెచ్చురు న్న తెలంగాణాలో నీళ్ల కరవు, కరెంటు కోతలు నిత్యకృత్యమైయ్యాని విమర్శలు గుప్పించారు. రైతు ఇందు లేదు, నీళ్లకోసం కొట్లాటాలు, కరెంటు కోతలు, కళ్యాణి లక్ష్మి లేదు, తులం బంగారం ఊసే లేదు ప్రజల దాగుకోసం తమ ప్రభుత్వంలో అమ లు జరిపిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు లేకు %శీ%డా చేసి అడిగితే కస్సు బుస్సు మంటున్న ప్రభు త్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. అందుకు ప్రజల మద్దతు కావాలన్నారు. రానున్న లోకసభ ఎన్నికల్లో బీఆర్ యస్ మద్దతు ఇవ్వడం ద్వారా మాత్రమే ప్రభుత్వంపై మీకున్న కసిని తెలియజేసే అవకాశం ఉందని అన్నారు. బీఆర్ఎస్ గవర్నమెంట్ లో పరికోతలు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు...బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఎక్కడ చూసినా వరికోతలు ఉండేవని.. ఇవాళ తెలంగాణలో ఎక్కడ చూసినా కరెంటు కోతలేనని, ఇది జరుగుతున్నచరిత్ర అంటూ కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ అధినేత మండిపడ్డారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో రోడ్షో నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోఎక్కడ చూసిరా వరికోతలు ఉండేవని. ఇవాళ తెలంగాణలో ఎక్కడ చూసినా కరంటు కోతలేనని,ఇది జరుగుతున్న చరిత్ర అంటూ కాంగ్రెస్ పాలనపై డీఆర్ఎస్ అధినేత మండిపడ్డారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో రోడ్ నిర్వహించారు. ఈ సందర్భం గా కార్నర్ మీటింగ్లో మాట్లాడుతూ.. 'ఎక్కడికి పోయింది కరెంటు, తొమ్మిది సంవత్సరాలు రెప్పపాలు పోకుండా అందిన కరెంటు ఎక్కడికి పోయింది? కరెంటు కోతలు ఉన్నయా? నేను మహర్నగర్లో మాజీ శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో భోజనం చేస్తున్న సమయంలో రెండుసార్లు కరంబుపోయింది అని చెప్పిన, నన్ను ఇబ్బంది. పెట్టాలని తీసేసారా? వాళ్ల అసమర్థతనా పోయిం ది.. పోయిందని ట్విట్లర్లో పెట్టాను అనితెలిపారు. హరీశ్ రావు నవాలకు రేవంత్ రెడ్డి తోక ముడిచారు...హరిష్ రావు రాజీనామా లేఖతో వచ్చి సవాల్ చేస్తే ముఖ్యముత్రి రేవంత్ రెడ్డి తోకముడిచారని బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ ఎద్దేవా చేశారు. ఇచ్చంపల్లి ప్రాజెక్టును కట్టి మన గోదావరి నీళ్లను తరలించు కుపోయే కుట్ర చేస్తుంటే ముఖ్యమంత్రి నోరు ఎందుకు మెదపడం లేదని ప్రశ్నించారు. లోక్ సభ వన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఖమ్మం పట్టణంలో కేసీఆర్ రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ఎప్పుడు ,నా రాష్ట్రం నా జిల్లా దాగుండాలని ఆరాటపడుతు రన్నారు. ఇంత ఎండను లెక్కచేయకుండా. పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు తర వచ్చారన్నారు. బీ ఆర్ ఎస్ హయాంలో తెలంగాణ లో ఎక్కడ చూసినా వరికోతలు కనిపించేవని ఇప్పుడు కరెంట్ కోతలు కని పిస్తున్నాయని విమర్శి దారు. మన పాలనలో దశలో తెలంగాణలో వంటలు పంజాబ్ను తలదన్నేస్థాయికి పోయాయని అ సమయంలో కేంద్రం మన వడ్లను కొనుగోలు చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ వానికి తెలంగాణ ఓట్లు కావాలి కానీ వారికి రైతు సమన్య లు పట్టవని ఆరోపించారు. చాయ్ హోటల్ వద్ద కేసీఆర్ చిట్ చాట్.. కేసీఆర్ ఖమ్మం రోడ్డు షోకు వెళుతున్న సమయం లో మార్గమధ్యంలో ఎల్లంపేట స్టేక్ తండా వద్ద చిన్న హోటల్ వద్ద ఆగారు. అక్కడున్న వారు కేసీబరు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. స్థానిక యువత కేసీఆర్ సెల్ఫీలు దిగింది. ఎన్టీఆర్ వచ్చాక సంక్షేమం ఎన్టీఆర్ రాకముందు కాంగ్రెసోళ్లు చెప్పింది. దున్నేవాడికి భూమి. తినేవాడికి విస్తరని.. గీసేవాడికిగుండు అనేది. కానీ, నిజమైన సంక్షేమం ఈ రాష్ట్రంలో ప్రారంభమైంది. ఎన్టీఆర్ తర్వాతనే. పేదలకు అన్నం దొరికింది. ఆ పుణ్యాత్ముడు పెట్టిన రూ.2కిలో బియ్యం ద్వారానే. ఈ రాష్ట్రం లో ఎవరన్నా కన్నా ఇది చరిత్ర. మహనీయుడు వచ్చిన తర్వాత రూ.2కే బియ్యం దొరికి పట్టెను అన్నం దొరికిన మాట చారిత్రక సత్యం. అల్లనే పక్కా గృహ నిర్మాణాలు, జనతా వస్త్రాలు భూమి శిస్తు రద్దు చేయడం అనేక కార్యక్రమాలు, నిజమై న సంక్షేమం కాంగ్రెస్ చేయలేదు. ఎన్టీఆర్ కాలం నుంచే ప్రారంభమైంది. అది మనందరికీ తెలుసు. అది చరిత్ర. తుడిసేస్తే పోయేది కాదు. దాని తర్వా త తెలంగాణ పోరాటం తెలంగాణ రావలం. ఎన్టీఆర్కు మించి కార్యక్రమాలు మనం చేసుకు న్నాం రైతుబందు, రైతుకీమా, 24 గంటల కరెం లు, ధాన్యం కొనుగోళ్లు చేసుకున్నాం. గుంట భూమి ఉన్న రైతు చనిపోతే కూడా వారంలో వారి ఇంటికి రూ. ఆరు లక్షలు వంపించాం. కళ్యాణ లక్ష్మి పథకం పెట్టకున్నం. ఏం చెప్పిండు ముఖ్యమంత్రి. కేసీఆర్ రూ. లక్ష ఇస్తున్నడు. నేను తులం బంగారం కూడా ఇస్తా అన్నడా? తులం బంగారం వచ్చిందా? తులం బంగారం తుస్సుమంది. ఇప్పుడు అడిగితే కాంగ్రెస్ కస్సుమంటున్నది. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడుతా. అంటున్నది. మంత్రి. మీరు అహంకారం ఉన్నది. మీరు చెప్పున్నది కొట్టడానికి. కానీ, రైతుల చెప్పులు బందోబస్తు ఉంటాయి అచెప్పులు వాళ్లు అనే తిరిగేస్తే మీరు మాడిమసై పోతరు.ఈ ఆహంకారం మంచిదికాదని చెప్పా'న్నారు.కేసీఆర్.

నామను గెలిపించండి.. కేంద్రంలోని సంకీర్ణప్రభుత్వంలో మంత్రిని చేస్తా అనిఖమ్మం లోకసభకు బీఆర్ యస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న నాను పార్లమెంట్ లో రైతుల దాన్యం కొనుగోలు కోసం గిట్టుబాటు ధరల కోసం గట్టిగ కొల్లాదారు. జిల్లాలో భక్త రామదాసు నిర్మించాం. 37 టీఎంసీల నీటిని తరలించే సీతారామ ప్రాజెక్ట్ పూర్తి కావాలి, జిల్లాను అభివృద్ధి చేయాలనే తపన ఉన్నవాడు ఆయన్ను గెలిపించండి. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వస్తుంది అందులో కేంద్రమంత్రిని చేస్తానని సభికుల హర్షధ్వానాల మధ్య కేసీఆర్ ప్రకటించారు. అంతకు ముందు నామ ప్రసంగించారు. కార్యక్రంలో రాజ్యసభ సభ్యులు వద్దరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ జిల్లా బీఆర్ యస్ అధ్యక్షులు తాతా మధు, మాజీమంత్రి వున్నాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, వందాల ఉపేందర్ రెడ్డి, బానోత్ మదన్ లాల్, ఖమ్మం కార్పొరేషన్ చైర్మన్ పూనుకొల్లు నీరజ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఖర్చును తప్పక నమోదు చేయాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్, ఎప్రిల్.30వుద యం జిల్లా ప్రతినిధి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చును తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.

మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్, , వ్యయ పరిశీలకులు ఉమాకాంత దృపాటీ, రాం కుమార్ గోపాల్, పోలీస్ అబ్జర్వర్ చరణ్ జిత్ సింగ్ సమక్షంలో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యరులు, వారి ప్రతినిధులకు ఎన్నికల వ్యయంపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా అబ్జర్వర్లు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాలను



ఖచ్చితంగా పాటించాలని, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, కేంద్ర బలగాలతో చెక్ పోస్టుల వద్ద నిరంతరం 24ఐ7 పటిష్ట బందోబస్తు నిర్వహిస్తుంటారని, సర్టిఫికేషన్ అనుమతులను నిర్ధారిత సమయంలో పొందాలని, తప్పకుండా ఎన్నికలకు సంబంధించిన ప్రతీ ఖర్చు ను రిజిస్టర్ చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు సహాయ రిటర్నింగ్ అధికారులు లెనిన్ వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్, మహబూబాబాద్ ఆర్డీఓ ఎల్.అలివేలు, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, కాంగ్రెస్ పార్టీ విధానాలు అగ్రవర్ణాల ప్రయోజనాలకే అనుకూలం

హైదరాబాద్ ఏప్రిల్ 30 (న)బీరిజర్వేషన్లు ఎత్తేసే ఉద్దేశమే బిజెపికి ఉంటే ఈడబ్ల్యూఎస్ మరియు మహిళ రిజర్వేషన్ల ను ఎందుకు ప్రవేశపెట్టేదని దక్షిణాది రాష్ట్రాల బీసీ దళిత ఆదివాసీ మేధావులతో మంగళవారం ఏర్పాటు చేసిన జూమ్ సమావేశంలో ప్రముఖులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.. సమావేశ నిర్వాహకులు , బీసీ రాజ్యాధికార సమితు అధ్యక్షులు దాసు సురేశ్ మాట్లాడుతూ 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏర్పడిన మొదటి బీసీ కమీషను ( కాకా కాలేల్కర్ ) రిపోర్ట్ ను , 1980 లో మండల్ కమీషన్ రిపోర్ట్ ను తొక్కిపెట్టిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. పేదలకోసం కులగణన నిర్వహిస్తామంటున్న కాంగ్రెస్ పార్టీ అగ్రవర్ణాలకు అనుకూలంగా ఉన్న ఈడబ్ల్యూఎస్, మహిళా రిజర్వేషన్లను కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్లో ఎందుకు వ్యతిరేకించలేదని ప్రశ్నించారు..? దీనినిబట్టే ఇరు పార్టీలు అగ్రవర్ణ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయే తప్ప పేద బడుగు బలహీన వర్గాల కోసం కాదని స్పష్టం అవుతుందని తెలిపారు.. రాజకీయంగా ఇరుపార్టీలు చేసుకునే అభియోగాలతో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ఒరిగేదేమీ లేదని గమనించాల్సిందిగా ప్రజలకు ఓటర్లకు విజ్ఞప్తి చేసారు .అగ్రవర్ణాల చేతుల్లో ఉన్న పార్టీలు ఆడుతున్న చదరంగంలో పేదవర్గాలను పావులుగా చేసి ఓట్లను రాబట్టాలనే కుట్ర దాగి ఉన్న విషయాన్ని గమనించాల్సిందిగా సహచర సామాజిక ఉద్యమ కార్యకర్తలకు పిలుపునిచ్చారు ..ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ , తమిళనాడు , తెలంగాణ మేధావులు , సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను జయప్రదం చేయండి...

## : సిఐటియు కూకట్పల్లి మండల్ ఎం. శంకర్



మేడ్చల్, ఏప్రిల్ 30,(వుదయం ప్రతినిధి ),మే ఒకటో తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను కార్మిక లోకం శ్రామికులు ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు కూకట్పల్లి మండల కమిటీ పిలుపునిస్తుంది. 1886లో 8 గంటల పరిధినం కోసం అమెరికా దేశంలో చికాగో నగరంలో కార్మికులు లక్షలాదిమంది వీధుల్లోకి వచ్చి పెద్ద ఎత్తున ఉద్యమించారని ఆ పోరాటంలో అప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం కార్మికులపై కాల్పులు జరిపి ఎంతో మందిని పిట్టల కాల్చి చంపిందని ఆ రక్తం నుంచి తమ చొక్కాలు విప్పి ఎర్రజెండాగా మార్చి ఎగరవేసిన రోజే మేడే కార్మిక దినోత్సవం అని అన్నారు. మహిళలకు ఓటు హక్కు సమాన పనికి సమాన వేతనం కనీస వేతనాలు ఈ హక్కులన్నీ సాధించుకున్నారని అన్నారు. నాటి నుండి నేటి వరకు అన్ని దేశాల్లో మే ఒకటో తారీఖున మేడే ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని తెలిపారు. ఇప్పుడున్నటువంటి ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తూ ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలు 16 గంటలకు పెం చేస్తున్నారని దీంతో కార్మికులపై పనిభారం పెరుగుతుందని, కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం 44 చట్టాలను నాలుగు కోడులుగా తీసుకొచ్చిందని తెలిపారు. ఇప్పటికీ కార్మికులకు కనీస వేతన అమలు కావటం లేదని ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం చాలా కంపెనీలో లేదని తెలిపారు. అందుకే మే డే స్ఫూర్తితో కార్మిక లోకం చైతన్యవంతంగా ఎన్నికల్లో పాల్గొని ఇప్పుడు వచ్చే ఎంపి ఎన్నికల్లో బిజెపి నీ చిత్తుచిత్తుగా ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కే కృష్ణా నాయక్, రాములు, రాజులు, సుధాకర్, మహేష్, కృష్ణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బోదకాలు బాధితుడి వైద్యానికి

**-సామాజిక మాధ్యమ మిత్రుల దాతృత్వం**

**-రూ. 1.40 లక్షల ఆర్థిక సాయం**



ధర్మపురి ఏప్రిల్ 30(వుదయం విలేకరి):గత కొన్ని సంవత్సరాల నుండి బోదకాలు సమస్యతో ఇబ్బందులు పడుతూ,శస్త్ర చికిత్స నిర్వహించు కునేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఓ బాధితుడికి వైద్యం కోసం ఫేస్ బుక్ మిత్రులు రూ. 1. 40 లక్షలు సాయం అందించి తమ ఔదార్యం చాటుకున్నారు.వివరాలు ఇలా ఉన్నాయి.ధర్మపురి మండలం,బుదేష్ పల్లె గ్రామానికి చెందిన జాడి మనోహార్ ఆటో డ్రైవర్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తు న్నాడు.కాగా కొన్ని సంవత్సరాల నుండి బోదకాలు సమస్యతో ఇబ్బందులు పడుతుండగా,కొన్ని నెలల నుండి సమస్య తీవ్రం కావడంతో ఆటో నడపలేని స్థితిలో ఇంటికే పరిమితమయ్యాడు.వైద్యులను సంప్రదిస్తే శస్త్ర చికిత్స నిర్వహించాల్సి ఉంటుందని, ఆరోగ్యశ్రీ వర్తించకపోవడంతో సుమారు రూ 4 లక్షల వరకు ఖర్చులు అవుతాయని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న మనోహార్ కుటుంబ సభ్యులు తమ సమస్యను ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ కు వివరించి సాయం అందించాలని కోరారు.దాంతో రమేష్ స్పందించి మనోహార్ సమస్యను వివరిస్తూ ఏప్రిల్ 5న ఫేస్ బుక్ లో పోస్ట్ చేశాడు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలు ఇతర దాతలు రూ. 1.40 లక్షలు మనోహార్ భార్య బ్యాంకు ఖాతాకు పంపించారు. దాతలు అందించిన విరాళాలను ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ దినేష్ చేతుల మీదుగా పంపిణీ చేయించారు. బాధితుని కుటుంబ సభ్యులు కొందరు వైద్యం కోసం కొంత అప్పులు ఇచ్చారని , వాటితో పాటు దాతల విరాళాలతో వారం రోజుల్లో శస్త్ర చికిత్స నిర్వహిస్తారని రమేష్ తెలిపారు.

# నెరేళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధి డిటేక్షన్ సర్వే

**-డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డా.శ్రీనివాస్**



ధర్మపురి ఏప్రిల్ 30(వుదయం విలేకరి):మండలంలోని నెరేళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అన్ని గ్రామాలలో కుష్ఠు వ్యాధి డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్సిడిసి )సర్వే ను మంగళవారం నిర్వహించారు. ఈ సర్వేలో భాగంగా అనుమానిత కేసులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నెరేళ్ల కి తీసుకురావడం జరిగింది.

కుష్టు వ్యాధి అనుమానిత కేసుల ను 64 కేసులను డా.ఎన్ శ్రీనివాస్ డిప్యూటీ డిఎంహెచ్ఓ, మెడికల్ ఆఫీసర్ డా.అవంతి పరీక్షించి 2 లెప్రసీ కేసులను నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో శాంతి కుమారి, డిపిఎమ్ఓస్ఈర్యా నాయక్,వాల్యా నాయక్ , హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఏ రాజేశం,సతీష్ కుమార్ సూప ర్వైజర్స్ వెంకటేష్ ,అనిత కుమారి , మనోరమ,స్టాఫ్ ఏఎన్ఎంస్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కే ఓటు వేయండి...

## : కాంగ్రెస్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30,(వుదయం ప్రతినిధి ),మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు మేయర్ కోలన్ నీలాగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ వారికి మద్దతుగా ఉదయం శ్రీరామ్ కుంట, కోలన్ నారాయణ రెడ్డి కాలనీ పార్క్ లో కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎం సి కార్పొరేటర్లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగదీష్ యాదవ్, కుమార్ యాదవ్, నాగరాజ్ యాదవ్, తలారి సాయి ముదిరాజ్, శ్రీనివాసరావు, అశోక్, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చి కుక్కల స్వైర విహారం

**-ఐదుగురికి తీవ్ర గాయాలు,స్థానిక గోశాలలో ఆవు మృతి**



ధర్మపురి,ఏప్రిల్ 30 (వుదయం విలేకరి): మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో పిచ్చి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. సోమవారం రాత్రి సమయంలో 5గురిని,మేకలు,పశువులపై కుక్కలుదాడి చేయగా గ్రామానికి చెందిన ఊల్లెందుల లింగవ్వమంతుల్లయ్యబుడారినారాయణుక్కలు రాజవ్వ,గాడిచాందుల గంగవ్వ లు గాయపడ్డారు వీరిని చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ధర్మపురిలో కాళీమాత అనుబంధ గోశాలలో రాత్రి పిచ్చికుక్క దాడితో 60 వేల రూపాయల విలువ కలిగిన ఆవు,లేగ దూడ పై దాడి చేయగా అవి మృత్యు వాత పడ్డాయి.గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పిచ్చికుక్కలను నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మొక్కు చెల్లించిన నెరేళ్ల కాంగ్రెస్ అధ్యక్షుడు కసారపు బాల గౌడ్

**-గతంలో అడ్లూరి గెలువు కోసం మొక్కు**



ధర్మపురి ఏప్రిల్ 30(వుదయం విలేకరి): మండలంలోని నెరేళ్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసారపు బాలగౌడ్ ఆధ్వర్యంలో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అత్యధిక మెజారిటీతో గెలువాలి అని ముడుపు కట్టారు. మంగళవారం ప్రభుత్వ విప్ అడ్లూరి సమక్షంలో రాజరం ఎలమ్మ దేవాలయంలో మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దినేష్, ఉపాధ్యక్షులు వేముల. రాజేష్,యూత్ అధ్యక్షులు సింహారాజు ప్రసాద్, మండల అధ్యక్షులు రాందేని మొగిలి, నెరేళ్ల గోవిందపల్లె ఎంపీటీసీ రెడ్డవేణి సత్యం,గోవిందపల్లె అధ్యక్షులు పురాంశెట్టి మల్లేశం, మండల యూత్ ఉపధ్యక్షులు దావనపెల్లి మధుకర్, కాసారపు రాజగౌడ్, జంగిలి మహేష్, జూంజూరు అశోక్,ఆకుల పోసన్న, మండల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కవులు, రచయితలపై మతోన్మాద ఎబివిపి దాడులను ఖండించండి.. పి డి ఎస్ యు.

**పార్లమెంట్ ఎలక్షన్లలో మతోన్మాద బిజెపి అభ్యర్థులను ఓడించండి.**




ఖమ్మం ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి): ఖమ్మం లోని పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ లెనిన్ నగర్ సంఘ కార్యాలయంలో జరిగింది...ఈ సందర్భంగా పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయంలో సెక్యూలర్ రైటర్స్ ఫోరం (సమూహ) ఆధ్వర్యంలో కవులు,రచయితలు నిర్వహించిన రాష్ట్ర సదస్సును మతోన్మాద ఎబివిపి మూకలు అడ్డుకోవడం అప్రజాస్వామికం.కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీతలైన పసునూరి రవీందర్, మెర్సీ మార్గరేట్ మరియు ప్రొ. కాత్యాయిని విద్మహే ,రచయితలు నరేష్ కుమార్ సూఫీ,స్కైబాబ,భూపతి వెంకటేశ్వర్లు లను అసభ్య పదజాలంతో దూషిస్తూ వారి పై దాడి చేసిన మూకలను శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాము.ప్రజాస్వామ్యయుతంగా వర్సిటీ అనుమతులు తీసుకొని కాకతీయ యూనివర్సిటీలో సభను నిర్వహిస్తుండగా యూనివర్సిటీకి సంబంధంలేని వ్యక్తులు ,ఎబివిపి మూకలు సభ జరుగుతున్న హాల్ లోకి చొరబడి మైక్ విసిరేసి,బ్యానర్ చింపి గందరగోళం సృష్టించారు.పోలీసుల ఎదుటే సమూహ రాష్ట్ర కో కన్వీనర్ నరేష్ కుమార్ సూఫీ పై దాడి చేశారు.కవులు రచయితలు,మేధావుల పై వరుస మూక దాడులు చేయడం పొరపాటు అయింది.గతంలో కూడా ఇదే యూనివర్సిటీలో పోలీసు వాహనంలో ఉన్న బైరి నరేష్ పై ఇలాంటి వారు దాడి చేసిన ఘటనలు కూడా ఉన్నాయి. కావున తక్షణమే దాడి చేసిన వారిని శిక్షించాలనీ, యూనివర్సిటీలలో అకడమిక్ వాతావరణాన్ని కాపాడాలని వారన్నారు ప్రొఫెసర్లు పై కవులపై రచితులపై మతోన్మాద ఏబీవీపీ గుండాలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం లేని ఎడల వామ పక్ష విద్యార్థి సంఘాలు కలుపుకొని ఉద్యమాలను నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా కమిటీ సాగర్ శ్రీకాంత్ అజయ్ భాస్కర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు..

# సమన్వయంతో పనిచేసి సీఎం సభను విజయవంతం చేయాలి

**సీఎం సభాస్థలిని పరిశీలించిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్,వివేక్,వంశీ**



ఎండపల్లి, ఏప్రిల్ 30(వుదయం విలేఖరి):కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మే 03 న ఎండపల్లి మండలం రాజారాం పల్లి గ్రామంలో నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీ లు స్థానిక నాయకుల తో కలసి పరిశీలించారు. మంగళవారం రాజారాం పల్లి లో నిర్వహించే సభాస్థలిని వారు పరిశీలించారు. హెలిపాడ్, వెహికల్ పార్కింగ్ ట్రాఫిక్ నియంత్రణ, సభకు హాజరయ్యే ప్రజలకు సమస్యలు ఎదురుగా కుండా పలు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎంపీ ఎన్నికల్లో తెలంగాణలోని అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుందని అన్నారు. 6 గ్యారంటీలతో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అవుతాయని, కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే అమలు చేస్తుందని అన్నారు. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీని భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మహ్మద్ బషీర్, నాయకులు ఎలుక రాజు, గాజుల విజయ్ ,గెల్లు శ్రీనివాస్, చంద్రమౌళి పలువురు నాయకులు పాల్గొన్నారు

# మల్కే పల్లి పాఠశాలలో నూరు శాతం ఉత్తీర్ణత

కాసిపేట ఏప్రిల్ 30 (వుదయం విలేకరి)కాసిపేట మండలంలోని మల్కే పల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాల లో పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. పాఠశాల నుంచి 42 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 42 మంది విద్యార్థుల మొత్తం ఉత్తీర్ణులు కావడం విశేషం పాఠశాల ఫలితాలలో అత్యధిక జిపిఏ 9.0 సాధించిన ఇస్లావత్ శివకృష్ణ పెంద్రం సిద్దు లను ప్రధానోపాధ్యాయులు, అజ్మీర్ నరసింహ ఉపాధ్యాయులు అభినందించారు. గిరిజన సంక్షేమశాఖ ద్వారా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళికల ద్వారా , అధికారుల నిరంతర పర్యవేక్షణ,ఉపాధ్యాయుల కృషి ద్వారా 100% ఫలితాలు సాధించామని ప్రధానోపాధ్యాయులు అజ్మీరా.నరసింహ తెలిపారు.

# ఆశీర్వదించండి పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుకనవుతా

**పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్**



బెల్లంపల్లి, ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) 'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలో అధికారంలోకి వచ్చే ఏ ప్రభుత్వంతోనైనా పోరాడి పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని పార్లమెంట్‌లో ప్రశ్నించే ప్రజల గొంతుకనవుతా అని పేర్కొన్నారు. 30 ఏండ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎలాంటి ఆరోపణ, మచ్చలేని నాయకుడిగా నేను ఎదిగానని ఇక్కడ పోటీ చేస్తున్న వాళ్లంతా ఎన్నికల ముందు వచ్చి, ఎన్నికల తరువాత కనిపించకుండా వెళ్లిపోయే వారే అని ఆరోపించారు. పార్లమెంట్ పరిధిలోని ప్రతి కుటుంబంతో నాకు ఆత్మీయ అనుబంధం ఉందని ఈశ్వర్ పేర్కొన్నారు.

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం అంటే కార్మిక, కర్షక క్షేత్రం. నేను ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగి, ప్రజల మధ్యే సింగరేణి కార్మిక నేతగా ఎదిగి రాజకీయాల్లోకి వచ్చా. ఓ కార్మిక బిడ్డగా నన్ను ప్రతి చోట గొప్పగా ఆదరిస్తున్నారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా, మంత్రిగా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గ ప్రజలకు సేవ చేశా. 30 ఏండ్ల రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా, దళిత వర్గాల నుంచి ఎదిగిన బిడ్డగా ఉన్న నాకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవకాశం ఇచ్చారని తెలిపారు.

**మోసపూరిత మాటలు నమ్మద్దు**

**-మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య**

కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలు నమ్మొద్దని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని ఐబీ చౌరస్తాలో కార్నర్ మీటింగులో మాట్లాడుతూ.

కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో 6 గ్యారంటీలను అమలు చేయడంలో విఫలం అయ్యారని విమర్శించారు.

బిఆరెస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ మాట్లాడుతూ.. కాకా కుటుంబం అన్ని రాష్ట్రాల్లో ప్యాక్టరీలు ఏర్పాటు చేశారు కానీ ఈ ప్రాంతానికి ఒక ప్యాక్టరీ ఏర్పాటు చేశారా అని ప్రశ్నించారు. ఎందుకు కాక వారసులకు ఓటు వేయాలని నిలదీశారు. కార్యక్రమంలో జెడ్పిటిసి బాణయ్య, ఎంపీపీ ప్రణయ్, ఎంపిటిసిలు మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసి పెద్దబోయిన మల్లన్న, మైనారిటీ మండల ప్రెసిడెంట్ మమ్మద్ గౌస్, సీనియర్ నాయకులు జావిద్ ఉస్సేన్,అబ్బుసాద్, ఎల్కా రాం చందర్, మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఓటు అడిగే నైతిక హక్కు బిజేపి కి లేదు

## ఎం హెచ్ డి అధ్యక్షుడు సునీల్ మాదిగ




బెల్లంపల్లి, ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సి వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి పదేండ్లు దాటినా వర్గీకరణ చేయని భారతీయ జనతా పార్టీకి మాదిగల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ విమర్శించారు.

మంగళవారం నాడు ప్రెస్ క్లబ్ ఐబీ తాండూర్ లో ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ.

బిజేపి పార్టీ వర్గీకరణ విషయంలో అనేకసార్లు మాట ఇచ్చి తప్పిందని 2014 కంటె ముందు వంద రోజుల్లో వర్గీకరణ అని ఆ పార్టీ నేతలు చెప్పారని గతంలో వెంకయ్య నాయుడు కేంద్రమంత్రి హోదాలో మాదిగల మీటింగ్ లో పాల్గొని హామీ ఇచ్చారని తర్వాత కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి గా అనేకసార్లు హామీ ఇచ్చారని ఆ హామీలన్నీ మాటలకే పరిమితమయ్యాయో తప్ప చేతల రూపం దాల్చలేదని అన్నారు.

మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రదాని నరేంద్ర మోడి హామీ ఇస్తే వర్గీకరణ అవుతుందని ఆశ పడ్డామని ఎన్నికల తరువాత పార్లమెంటు లో వర్గీకరణ బిల్లు పెట్టకుండా మోసం చేసారని ఇన్నిసార్లు మాదిగలను మాటలతో మభ్యపెడుతున్న బీజేపీకి మాదిగలు, మాదిగ ఉప కులాలు ఎవరూకూడా ఓటు వేయద్దని కోరుతున్నామన్నారు. ఎస్సి వర్గీకరణ జరగలన్న మాదిగలకు మాదిగ భవనాల ఏర్పాటు కావాలన్న మందమర్రి లెదర్ పార్కు పుణ ప్రారంభమై మాదిగ యువతకు ఉద్యోగాలు రావాలన్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ని గెలిపించుకోవాల్సిన భాధ్యత మనపై ఉన్నదని తెలిజేశారు. గడ్డం వంశీ యువనాయకుడు మంచి విజనరీ ఉన్న నాయకుడని, మాదిగలకు న్యాయం చేసే విషయంలో బెల్లంపల్లి, చెన్నూర్ శాసనసభ్యులు గడ్డం వినోద్ , వివేక్ వెంకటస్వామి కట్టుబడి ఉన్నారని ప్రతి మాదిగ ఈసారి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అన్నారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కుశ్నపల్లి నారాయణ మాదిగ, వడ్లూరి శ్రీనివాస్ మాదిగ, జిల్లా అధ్యక్షులు కదారి రమేష్ మాదిగ, నాయకులు అట్కపురం సమ్మయ్య మాదిగ, ఆయిల్ల నర్సింహులు, ఆయిల్ల స్వామి, సుందిల్ల సంతోష్, ఇప్ప అశోక్, బొల్లి బాబన్న, సంజీవ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

-కెసిఆర్ పాలననే కోరుకుంటున్న ప్రజలు

-బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే ప్రజల పక్షాన పోరాడుతుంది

-పెద్దపల్లి ఎంపీ గా గెలిపించాలి

కొప్పుల. ఈశ్వర్







ధర్మపురి ఏప్రిల్ 30(వుదయం విలేకరి):మోస పూరిత హామీలతో గద్దనేక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైందని,ప్రజలు బీఆర్ఎస్ పార్టీనే కోరుకుంటున్నారని మాజీమంత్రి పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మపురి పట్టణంలో పలు ప్రధాన వీధులలో స్థానిక నాయకులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమలుకు సాధ్యం కానీ హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని, ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్ ను ప్రజలు గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మహిళలకు నెలనెలా ఇస్తామన్న 2500 రూపాయలు ఏమయ్యాయని, పంటలకు నీరందించక లక్షల ఎకరాల్లో పంట పొలాలు ఎండిపోయాయని, రైతులకు క్వింటాల్ పై ఇస్తానన్న 500 రూపాయల బోనస్ ఏమైందని ప్రశ్నించారు. కళ్యాణ లక్ష్మి పథకం లో భాగంగా ఆడబిడ్డలకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని, 6 గ్యారంటీలు బూటకమని, ఎన్నికల్లో లబ్ది పొందడానికి రుణమాఫీ చేస్తామని అంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలు గమనిస్తు న్నారని పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకే పట్టం కడతారని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని ధర్మపురిలో చేసిన అభివృద్ధి కళ్ళ ముందు కనబడుతుందని నియోజకవర్గ ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ సంగి.సత్తెమ్మ,ఎంపిపి చిట్టిబాబు, వైస్ ఎంపిపి మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్లు,కోఆప్షన్స్,మాజీ ఎఎంసి చైర్మన్ అయ్యోరి రాజేష్, మాజీ వైస్ చైర్మన్ అక్కినపెళ్లి. సునీల్, చిలువేరీ.శ్యామ్ సుందర్, మురికి శ్రీనివాస్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం...

## : మేయర్ కోలన్ నీలాగోపాల్ రెడ్డి







కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30,(వుదయం ప్రతినిధి ),మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, మేయర్ కోలన్ నీలాగోపాల్ రెడ్డి ఆద్వర్యంలో మేడ్చల్ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ వారికి మద్దతుగా 16వ డివిజన్ పరిధిలో ఫ్లోర్ లీడర్ స్థానిక కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ ఆద్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అని కాంగ్రెస్ అభ్యర్థి సునీతమ్మ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఎన్ఎంసి

కార్పొరేటర్లు చిట్ల దివాకర్, ఇంద్రజిత్ రెడ్డి, సురేష్ రెడ్డి, ఆవుల పావని జగన్ యాదవ్, రాజేశ్వరీ వెంగయ్య చౌదరీ, కోలన్ వీరేందర్ రెడ్డి, గంగెయ్యేల శ్రీనివాస్ యాదవ్, ఆవుల ప్రసన్న జగదీష్ యాదవ్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్, వాణి స్టీఫెన్ పాల్,సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి ,ఆవుల జగదీష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, తలారి సాయి ముదిరాజ్, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, యువ నాయకులు కోలన్ బాలరెడ్డి, మహేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో రాజీవ్ గాంధీ నగర్ ఢిల్లీ స్వీట్ హౌస్ నుండి భారీ ర్యాలీగా 15, 20 డివిజన్ లలో ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, సంక్షేమ సంఘం సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సి ఫలితాలలో అధిగమించిన షైన్ విద్యార్థులు.!

## జి.పి.ఎ సాధించిన విద్యార్థులను అభినందించిన షైన్ యాజమాన్యం



హనుమకొండ, ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి) : కార్పోరేటు విద్యాసంస్థలను తలదన్నేల విద్యారంగంలో విశిష్ట సంస్థగా పేరొందిన షైన్ విద్యార్థులు నేడు విడుదలైన పది ఫలితాలలో తమ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, జిల్లాకే తలమానికంగా నిలిచారు. షైన్ అంటే కేవలం 'ఐఐటి' నే కాదని అన్ని రంగాల్లో మేమే ముందుంటామని మరోసారి రూఢీ అయ్యిందని షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ తెలిపారు.

10 లో 10 జి.పి.ఎ పాయింట్లు సాధించడంలలో షైన్ ఎప్పుడూ అగ్రస్థానంలో నిలుస్తుందని మరోసారి నిరూపించబడినది. జిల్లాలోనే అత్యధికంగా 40 మంది 10 జి.పి.ఎ సాధించింది. అంతేకాకుండా 56 మంది 9.8 జి.పి.ఎ, 50 , 9.7 2.2.2, 56 , 9.5 2.2.2, 43 , 9.3 2.2.2, 55 , 9.2 2.2.2 సాధించారని చైర్మన్ మూగల కుమార్ యాదవ్ తెలిపారు. త్రి నగరంలోనే గాక రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచారు. తెలుగులో 222 హిందిలో 166, ఇంగ్లీషులో 125, మాథ్స్ 265, సైన్స్లో 248, సోషల్ లో 213 కూడా అత్యధిక 10 గ్రేడ్ పాయింట్లు సాధించిందని, పాయింట్లు సాధించిన విద్యార్థులను షైన్ యాజమాన్యం అభినందించారు. దేశంలోని ప్రతీ ప్రతిష్ఠాత్మక కళాశాలలో షైన్ విద్యార్థులున్నారని, దానికి క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన కారణమని డైరెక్టర్.పి. రాజేంద్రకుమార్ తెలియజేశారు.

ప్రతీ విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ, మానసిన వికాసం, విలువలతో కూడిన విద్యను అందిస్తూ, నూతన సమాజ నిర్మాణమే షైన్ విద్యాసంస్థల లక్ష్యమని డైరెక్టర్ మూగల రమ తెలిపారు.కార్యక్రమంలో ఐఐటి కోఆర్డినేటర్ మూగల రమేష్, షైన్ ఎర్రగట్టు గుట్ట చైర్మన్ జె.శ్రీనివాస్, ప్రిన్సిపల్స్ జి.రాజ్ కుమార్, బి. సంపత్, పి.విశాల్, కవితా రాణి, దినేష్, ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# స్నేహ నగర్ ఎస్.ఆర్. విద్యార్థుల ప్రభంజనం.!









హనుమకొండ, ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి) :హనుమకొండ లోని స్నేహ నగర్ లో గల ఎస్.ఆర్. పాఠశాల విద్యార్థులు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించారని ఎస్ ఆర్ పాఠశాలల జోనల్ ఇంఛార్జ్ రమ శరవన్ అన్నారు. మంగళవారం రోజున ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో స్నేహ నగర్ ఎస్. ఆర్ పాఠశాల విద్యార్థులు నలుగురు ఏ.స్పందన, సి. ఎచ్.రూప కృష్ణ, జి. లిపిక, బి.శాంత 10/10%+ూ:ూ%.సాదించారని తెలిపారు. మిగితా విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించినారని అన్నారు.అనంతరం ప్రిన్సిపాల్ సరస్వతి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల, శ్రమతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారని అన్నారు. విద్యార్థులను,ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థులు,,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమైన జీవితంకై వ్యాయమ సాధన చేయండి..!

## - వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ, ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి) : పదవీవిరమణ అనంతరం కూడా తమ వ్యక్తిగత ఆరోగ్యం కోసం వ్యాయమం నిరంతరం సాధన చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులకు సూచించారు. వరంగల్ పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి మంగళవారం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారుల సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పదవీవిరమణ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని, పదవీవిరమణ చేస్తున్న సబ్%-%ఇన్స్పెక్టర్లు బి.వెంకటేశ్వర్లు, యం.రాజు, ఏ.ఆర్.ఎస్.ఐ మధుసూధన్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుళ్ళు బి.తిరుపతి, కె.బిక్షపతి, కానిస్టేబుల్ బాలయ్యలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాతుడుతూ సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో పనిచేయడంమే కాకుండా క్లిష్టసమయాల్లో విధులు నిర్వహించి నేడు శాంతియుతమైన వాతరణం కల్పించడంలో వీరు ప్రధాన కారుకులని, నేటి తరం పోలీసులకు వీరు స్పూర్తిగా నిలుస్తారని. ముఖ్యంగా పోలీసులు తమ విధుల్లో రాణించడం ప్రధాన కారణం వారి కుటుంబ సభ్యులని, కుటుంబ సభ్యులు ఇచ్చిన సహకారంతోనే పోలీసులకు అప్పగించిన పనుల్లో రాణిస్తున్నారని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్‌కుమార్, ఏసిపిలు పార్థసారధి, అనంతరయ్య, ఆర్.ఐలు శ్రీధర్, శ్రీనివాస్, స్పర్జన్‌రాజ్, చంద్రశేకర్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్‌కుమార్‌తో పాటు పదవీవిరమణ పోందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆటో కార్మికులు ఓడించాలి!

## - కార్మిక న్యాయవేదిక జిల్లా అధ్యక్షులు కత్తి వెంకన్న గౌడ్



ములుగు, ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రైవేట్ వాహనాలు ఆటో టాటా ఏసిలు నడుపుకుంటున్న ప్రైవేట్ వాహనాలు దారుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాలు కల్పిస్తున్న సంగతి అందరికి తెలిసిందే ఈ వసతి మూలంగా ప్రైవేట్ వాహనాలు దారులు గిరాకీ లేక ఖర్చులు ఏల్లక కిస్తీలు కట్టలేక కన్న తల్లీ తండ్రులను భార్యాపిల్లలను పోసించుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఒక దశలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పిస్తాం అంటూ మాయ మాటలు చెప్పడాన్ని సహించలేకపోతున్నాం ప్రభుత్వం వెంటనే ప్రైవేట్ వాహనాల డ్రైవర్లు కు ప్రాధాన్యత ఇస్తూ జీవన భృతిని ప్రతినెలా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి మాయ మాటలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేయడం మానుకోకుంటే కాంగ్రెస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి తగిన గుణ పాఠం చెప్పాలి అని సామాజిక కార్మిక వేదిక ములుగుజిల్లా అధ్యక్షులు కత్తి వెంకన్న గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రవి బాబురావు భద్రయ్య మేకల మహేందర్ శోభన్ సందీప్ సంపత్ బండారి రాజు ప్రశాంత్. అశోక్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు ఖర్చు వివరాల తనిఖీలకు కార్యాచరణ



ఖమ్మం, ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి):ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని పోటీచేయు అభ్యర్థుల ఖర్చు వివరాల తనిఖీలకు కార్యాచరణ చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు అభ్యర్థుల వ్యయ వివరాల మొదటి తనిఖీ మే 1 న, రెండో తనిఖీ మే 6న, మూడో తనిఖీ మే 10 న చేపడతారని ఆయన అన్నారు. తనిఖీలు పై తేదీలలో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నూతన కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చేపడతారని ఆయన అన్నారు. అభ్యర్థులు లేదా అభ్యర్థుల వ్యయ ఏజెంట్లు సంబంధిత వ్యయ రిజిష్టర్లతో పై తేదీలలో హాజరుకావాలని, లేనిచో ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు చేపట్టబడునని రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎస్ఎస్ సి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు టాపర్లు




యాదాద్రి భువనగిరి / గుండాల ,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): మంగళ వారం ఉదయం వెలబడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలు లో గుండాల మండల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. గుండాల మండలంలో 9 ఉన్నంత ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అందులో 20068 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 257 మంది పరీక్షలు రాయగా 247 మంది విద్యార్థులు ఉత్తీర్ణులకు అయినట్లు మండల విద్యాశాఖ అధికారి విపూరి శ్రీధర్ తెలిపారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో చదివిన విద్యార్థి మచ్చ బిందు 9.8 గ్రేడ్ సాధించి మండల టాపర్ గా నిలిచింది. మరో విద్యార్థి నరంల దీపిక మండల టాపర్ గా నిలిచారు. సుద్దాల గ్రామంలో చదివిన విద్యార్థి ముత్యం ప్రియాంక 9.7 గ్రేడ్ సాధించి మండల స్థాయి రెండవ స్థానంలో నిలిచారు. వేల్మజాల గ్రామానికి చెందిన విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలు చదివిన ఎస్ హేమావతి మండల స్థాయి తృతీయ స్థానంలో నిలిచారు. మండల కేంద్రంలోని కేజీబీవీ ఉన్నంత పాఠశాల 42 మంది విద్యార్థులకు గాను 42 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కావడంతో విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల అధ్యాపక బృందాలకు అభినందనలు తెలిపారు.

# భువనగిరిలో గెలిచేది బీఆర్ఎస్ అభ్యర్థే.. జగదీష్ రెడ్డి




మర్రిగూడ, ఏప్రిల్ 30, (వుదయం ప్రతినిధి): కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా ఆదుకుంటానని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. రానున్న లోక్సభ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని భారతి గార్డెన్లో ఏర్పాటు చేసిన మర్రిగూడ నాంపల్లి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి భువనగిరి లోక్సభ భారాస అభ్యర్థి క్యామ మల్లేష్ తో కలిసి ఆయన హాజరయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాను మూడు కుటుంబాలు పీడుస్తున్నాయని రానున్న కాలంలో వారి భరతం పడతామని హెచ్చరించారు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. భువనగిరిలో గెలిచేది బీఆర్ఎస్ అభ్యర్థే అని, ఎంపీ అభ్యర్థి గెలుపు కొరకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను తయారు చేసే కర్మాగారం అని కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని 16 ఎంపీ సీట్లు గెలవబోతున్నామని ఆయన జోస్యం చెప్పారు. అంతకుముందు క్యామ మల్లేష్ మాట్లాడుతూ బీసీ బిడ్డనైన తనను గెలిపించాలని ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలిపారు. సమావేశం మధ్యలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతుండగా, పార్టీ వీడిన వారిని మళ్లీ చేర్చుకోవద్దని కార్యకర్తలు నినాదాలు చేయగా, అటువంటి వారికి పార్టీలో మళ్ళీ స్థానం ఉండదని బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి స్రవంతి, పల్లె రవికుమార్ గౌడ్, అనంతరాజు గౌడ్, మెండు మోహన్ రెడ్డి, కట్కూరి వెంకటేష్ గౌడ్, నల్ల యాదయ్య, మునగాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించిన రాఘవేంద్ర లిటిల్ హాన్స్ పాఠశాల విద్యార్థులు





జన్నారం,ఏప్రిల్ 30(వుదయం విలేఖరి) మండల కేంద్రంలో గల రాఘవేంద్ర లిటిల్ హాన్స్ పాఠశాల విద్యార్థుల మంగళవారం రోజున ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణతతో పాటు ముగ్గురు విద్యార్థులు10 జిపిఏ లు సాధించారని పాఠశాల చైర్మన్, జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, కరస్పాండెంట్ ఎర్ర సంపత్ తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాల నుండి ఎదులాపురం అభినందన్ తేజ,కండ్లె కౌశిక్,బాదావత్ అఖిల్ ముగ్గురు విద్యార్థులు టెన్ జిపిఎ సాధించగా, 21 మంది విద్యార్థులకు 9 జిపిఎ సాధించి వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్, కరస్పాండెంట్ ఎర్ర సంపత్, ప్రిన్సిపాల్ ఎదులాపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ అబద్ధాల పార్టీ

## రాష్ట్ర బిజెపి పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ





అందోల్ ,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): ,కాంగ్రెస్ పార్టీ అబద్ధాల పార్టీ అనిరాష్ట్ర బిజెపి పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. మూడోసారి నరేంద్ర మోడీ భారత దేశ ప్రధాని మంత్రి చేయాలనే మరియు అందోల్ జహీరాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బిబి పాటిల్ భారీ మెజార్టీతో గెలిపించాలని సంకల్పంతో మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని ఐబీ చౌరస్తాలో నిర్వహించిన బిజెపి తెలంగాణ జహీరాబాద్ –మెదక్ జన సభ భారతీయ జనతా పార్టీ సభలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఢిల్లీలో మోడీ అందోల్ గెలుపు పేద ప్రజల అభివృద్ధికి మలుపు ప్రజలంతా గళంమెత్తి చెప్పాలన్నారు. మోడీ సంక్షేమ పథకాలు ప్రతి గ్రామంలో అందలేనిది ఊరు లేదన్నారు. సభ ప్రాంగణంలో అందుబాటులో ఉన్న అత్యవసర అంబులెన్స్ స్టాఫ్ జీవీక్ ఏమరి పీఎం జనార్ధన్ ,ఈఎంఈ మహేష్ ,డ్యూటీ డైరెక్టర్ తో కలిసిమెదక్ జిల్లా టేక్మా ల్ అంబులెన్స్ సర్వీస్ దానిలో ఉండాల్సిన పరికరాలు ఉపయోగంలో ఉండడంతో అంబులెన్సు స్టాఫ్ ఈఎంటి ఆశయ్య, పైలట్ ఇషాక్ లను డిఎంహెచ్వో అభినందించారు.

# పరీక్షా కేంద్రాలలో సదుపాయాల కల్పన వివరాలు సమర్పించాలి...

## మొత్తం జిల్లాలో 31 పరీక్ష కేంద్రాల ఏర్పాటు...

## స్థానిక సంస్థల అదన కలెక్టర్ దివాకర




జగిత్యాల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి) టిఎస్ పి ఎస్ సి గ్రూప్ 1 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని పరీక్ష కేంద్రాలలో సదుపాయాల కల్పన వివరాలు సమర్పించాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యదర్శి నికోలస్ అన్నారు మంగళవారం జిల్లాల నోడల్ అధికారులు పోలీస్ నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 9 న జరుగనున్న గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాలను ఇప్పటికే గుర్తించామని ఆయా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు సీటింగ్ మరుగుదొడ్లు విద్యుత్ సరఫరా సి సి కెమెరాలు తదితర ఏర్పాట్ల పై చెక్ లిస్ట్ ప్రకారం ఆర్డీఓ లు పరిశీలించి నివేదికలు పంపించాలని తెలిపారు పరీక్ష సమయంలో అభ్యర్థులను విస్తృత తనిఖీ చేయడం ఎలాంటి వస్తువులు అనుమతించడం జరగదని వివరంగా తెలియజేశారు కమీషన్ ఆదేశాల మేరకు పరీక్షను సజావుగా నిర్వహించాలని తెలిపారు బందో బస్తు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని తెలిపారు వీడియో సమావేశం అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో 31 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇందులో జగిత్యాలలో 26 కోరుట్ల లో 4 జేఎన్టీయూ లో ఒకటి ఏర్పాటుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు ఆయా కేంద్రాలను ఆర్డీఓ లు పరిశీలించి నివేదికలను రేపటి లోగా చెక్ లిస్ట్ ప్రకారం సమర్పించాలన్నారు ఈసమావేశంలో ఆర్డీఓ లు పి మధుసూదన్ ఆనంద్ కుమార్ శ్రీనివాస్ కలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వంబర్ తదితరులు పాల్గొన్నారు

# కార్మికులను మోసం చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

## – ఏఐటీయూసి రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్




యాదాద్రి భువనగిరి / ,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): భువనగిరి జిల్లా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ మరియు సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనం మరియు పెండింగ్ లో ఉన్న 4 నెలల జీతం వెంటనే ఇవ్వాలనీ కోరితే కార్మికులను పిలిచి తెల్ల కాగితాలపై సంతకాలు తీసుకొని అన్ని సక్రమంగా చెల్లిస్తున్నామని అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి కార్మికులకు మోసం చేసిన టీ. వి. టీ కాంట్రాక్టర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజున తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సానిటేషన్ మరియు సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులను మోసం చేసిన టివిటి యజమాన్యం కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ లోని అత్యవసర విభాగం ఎదుట కార్మికులు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2022 జూన్ నెల నుండి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం పెంచిన కొత్త వేతనాలను ఆసుపత్రి కార్మికులు అందుకుంటున్నారని కానీ భువనగిరి జిల్లా ఆసుపత్రిలో మాత్రం అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి జిల్లా ఆస్పత్రిలో ప్రస్తుతం నిర్వాహణలో ఉన్న టీ. వి టీ ఏజెన్సీ కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా ప్రభుత్వ నిబంధనలను తుంగల తొక్కి కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలలో పారదర్శకత లేకుండా కేవలం 10,000 మాత్రమే చెల్లించి చేతులు దులుపుకుంటున్నాడని ఆయన అన్నారు. పి ఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా అమలు చేసి ఇవ్వని వారికి వెంటనే ఇవ్వాలని, 8 గంటల పనిన విధానాన్ని అమలు చేసి 3 షిఫ్ట్ లు వెంటనే అమలు చేయాలని, సంవత్సర కాలంగా తక్కువ ఇచ్చిన వేతనం వెంటనే చెల్లించాలని, ప్రతి నెల 5వ తేదీన జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులను మోసం చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని దీనిపై పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, శానిటేషన్ కార్మికులు మేడబోయిన లక్ష్మమ్మ, జేరిపోతుల కమలమ్మ, ఇస్తారమ్మ, కృష్ణ, సులోచన, సోమనర్సయ్య, ఉమారాణి, నర్సింహా, లక్ష్మయ్య, లలిత, భారతమ్మ, హేమలత, శారద, నాగరాణి, కిరణ్, శేఖర్, మమత, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల పరిశీలకుని తనిఖీ



మర్రిగూడ, ఏప్రిల్ 30, (వుదయం ప్రతినిధి): లోక్ సభ ఎన్నికల విధుల్లో భాగంగా భువనగిరి పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు రాబర్ట్ సింగ్ క్షత్రియ మంగళవారం మర్రిగూడ మండలంలో పర్యటించారు. మండలంలోని తిరుగండ్లపల్లిలోని ఎస్ఎస్టీ టీం చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన ఆయన ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేయాలని విధులు నిర్వర్తిస్తున్న అధికారులను ఆదేశించారు. అనంతరం ఎర్రగండ్లపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లను (233, 234) తనిఖీ చేసి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని, ఓటర్లను ప్రభావితం చేసే అంశాలను నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయన ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో సుబ్రమణ్యం, మర్రిగూడ మండల తహసిల్దార్ బక్క శ్రీనివాసులు, స్థానిక ఎంపీడీవో మునయ్య, నాయబ్ తహసిల్దార్, డీఈ (పిఆర్), సీనియర్ అసిస్టెంట్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మేడే ఉత్సవాలను జయప్రదం చెయ్యండి

## – సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు



యాదాద్రి భువనగిరి / ,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. గుండు వెంకటనర్సు మాట్లాడుతూ ప్రపంచ కార్మికులు తమ హక్కులు సాధించుకున్న రోజును మేడే అని 138 సంవత్సరాల క్రితం అమెరికా దేశం లోని చికాగో నగరంలో పెట్టుబడి దారి విదానానికి వ్యతిరేకంగా, యజమానుల నిరంకుశత్వానికి ఎదురు తిరిగి ఎనమిది గంటల పని దినం కోసం, మహత్తర పోరాటం నిర్వహించారని, ఆ పోరాట ఫలితంగా నేడు ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు ఎనమిది గంటల పని విధానం కొనసాగిస్తున్నారని, కానీ, మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుక వచ్చి, బానిసత్వం లోకి కార్మికులను నెట్టే ప్రయత్నం చేస్తుందని, తమ హక్కుల పరిరక్షణకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు.

# గుండెపోటుతో రైతు మృతి.



ఖానాపురం ,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన రైతు కప్పల శీను (44) గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు తెలిపారు. మృతుడు తన సొంత పంట చేను వద్దకు వెళ్లి మొక్కజొన్నలను కాంటా పెట్టించి తిరిగి ఇంటికి వచ్చి చాతి వద్ద నొప్పిగా ఉందని తెలపడంట వెంటనే నర్సంపేట ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనె మృతి మృతిచెందినట్లు వారు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు బోరున విలపించారు.

# ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి.

**ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు.**

ఖానాపురం ,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): ఎండల ప్రభావం విపరీతంగా ఉన్నందున మండల ప్రజలందరూ పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మండల ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ 43 డిగ్రీలపైకి ఎండలు కోడుతున్నాయని ప్రజలు అత్యవసరం అనుకుంటేనే ఇంటి నుంచి బయటకు రావాలని మండల ప్రజలకు తెలుపుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున బయటకు వెళ్లేటప్పుడు గొడుగు పట్టుకొని వెళ్లవలసిందిగా మండల ప్రజలకు తెలుపుతూ ప్రతి ఇంటి వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉంచుకోవాలని మండల ప్రజలకు ఎంపీపీ తెలిపారు.

# పది ఫలితాల్లో అమ్మాయిలదే అగ్రస్థానం..

మర్రిగూడ, ఏప్రిల్ 30, (వుదయం ప్రతినిధి): గురువారం వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మర్రిగూడ మండలంలో 92 శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యింది. అమ్మాయిలదే అధిక శాతం ఉత్తీర్ణత పొందినట్లుగా అధికారులు తెలిపారు. మొత్తం 292 మంది పరీక్ష రాయగా 270 మంది పాస్ అయ్యారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థిని మాదగోని కావ్య 9.7 జీపీఏ సాధించగా, మర్రిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విక్టోరియా స్టెల్లా 9.5 జీపీఏ సాధించారు. చాట మేఘన, చరణ్ కుమార్ 9.5 జీపీఏ పొందారు.

# ఆంగ్లమాధ్యమంలో వందశాతం ఉత్తీర్ణత సాధించిన కలమడుగు పాఠశాల విద్యార్థులు



జన్నారం,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి) మండలంలోని కలమడుగు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఆంగ్ల మాధ్యమ పరీక్షలో వందశాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్టరాజమౌళి తెలిపారు. మంగళవారం రోజున ఉదయం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో తమ పాఠశాలకు చెందిన ఎల్కుసి రఘు 9.8 జీపీఏ సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచారని మొత్తంగా 95శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్ట రాజమౌళి,ఎంఈఓ విజయ్ కుమార్,ఉపాధ్యాయులు రమేష్, గ్రామస్తులు, తల్లిదండ్రులు అభినందించారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందరికి అందేలా కృషి చేస్తాను

## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సుగుణ



ముధోల్, ఏప్రిల్30 (వుదయం ప్రతినిధి)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి పొందేలా కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సుగుణ హామీ ఇచ్చారు. మంగళవారం నిర్మల్ జిల్లా లోని మామడ మండలం చిన్న రాంపూర్ గ్రామంలో సుగుణ, డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. వీరిని గ్రామస్థులు వారి సంస్కృతి సంప్రదాయాలతో ఘనంగా స్వాగతం పలికారు. గడప గడపకు కాంగ్రెస్ పార్టీ యొక్క ఐదు గ్యారెంటీ లను ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సుగుణక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరేవిధంగా కృషి చేస్తానని ,కాంగ్రెస్ ను మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ ప్రచారంలో జిల్లా స్థాయి నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి...

## : డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30,(వుదయం ప్రతినిధి ),మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గారి గెలుపుకై ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ 2, 3వ డివిజన్ లో ఇంటింటి ప్రచారంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ బాలాజీ నాయక్, పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్క్ వాకర్స్, ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం కోరుతూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవి కంత్, చంద్రగిరి సతీష్, సంద్ర వెంకటేష్, ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు సాంబ శివా రెడ్డి, గోపాల్ కృష్ణ ముదిరాజ్, అజయ్ చౌదరి, స్వామి, దశరథ్, దివాకర్ రెడ్డి, గౌస్, డివిజన్ అధ్యక్షులు యాదగిరి గౌడ్, ఆవుల ఎల్లయ్య, మురళి యాదవ్, బిక్షపతి, స్టాలిన్ రెడ్డి, ముత్యాలు,బైండ్ల నగేష్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు లలిత రెడ్డి, స్వర్ణ కుమారి, శిల్ప, కృష్ణ మంజరి, సంధ్య రాణి, మేఘన, స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ఎస్.వీ.ఎన్ ప్రభంజనం

## - గుట్ట ఎస్.వీ.ఎన్ లో మరోసారి వంద శాతం ఫలితాలు








యాదాద్రి భువనగిరి / యాదగిరిగుట్ట ,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): పది ఫలితాల్లో యాదగిరిగుట్ట పట్టణంలోని ఎస్.వీ.ఎన్ లో మరోసారి 100% ఫలితాలు నమోదయ్యాయి. పదవ తరగతి పరీక్ష రాసిన ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించడం ద్వారా గుట్ట మండలంలోనే నంబర్ వన్ విద్యాసంస్థగా ఫలితాలు నిరూపించాయి. గత 20 సంవత్సరాలుగా పరీక్ష రాసిన ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించి సరికొత్త రికార్డును నమోదు చేశారు. ఈ సంవత్సరం కూడా బెస్ట్ అవైలబుల్ స్కీమ్ లో ఉచితంగా విద్యను అభ్యసిస్తున్న మాలోతు మురారి 9.7/10 జీ.పీ.ఏ సాధించి గుట్ట మండలంలో ఒక గిరిజన విద్యార్థి టాపర్ గా నిలబడటం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. మట్టిలోని మాణిక్యాలను వెలుగులోకి తీసుకు వస్తున్న ఎస్.వీ.ఎన్ యాజమాన్యాన్ని కూడా పలువురు అభినందించారు. మాలోతూ జస్వంత్ 9.5, ముక్కెర్ల శివాణి 9.5, నార అంబిక 9.3, తాదూరి కౌశిక్ 9.2, నమిల నర్సింగ్ రావు 9.2, గుగులోతు గౌరీ 9.2, మిట్ట ఉజ్వల 8.7, పల్లెపాటి స్ఫూర్తి 8.7, తడక జస్వంత్ 8.5, దొడ్డి రోహిత్ కళాధర్ 8.5, కొడిమ్యాల అలేఖ్య 8.2, కునుసోతు సిద్ధార్థ, మేఘావత్ జనార్ధన్ 7.5, కంబాల మనోజ్ కుమార్ 7.3, కొమ్మరాజుల చరణ్ 7.0, అమీల్ సంజన 6.8, శివరాత్రి అఖిల్ 6.8, ఇంజ సందీప్ 6.7 సాధించారు. మాలోతు మురారికి అభినందనలు. యాదగిరిగుట్ట ఎస్.వీ.ఎన్ రెసిడెన్షియల్ హైస్కూల్ లో పదవ తరగతి టాపర్గా నిలిచిన మాలోతు మురారిని శాలువా జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఎస్.వీ.ఎన్ ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్, ప్రిన్సిపాల్ గొట్టిపర్తి మాధురి, డైరెక్టర్ గొట్టిపర్తి వృతిక్, ఉపాధ్యాయులు మురారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ లో విద్యను అభ్యసిస్తున్న తుర్కపల్లి మండలం గోగుల గుట్ట తండాకు చెందిన మాలోతు రాజేష్ సోదరుడైన మాలోతు మురారి పట్టుదలతో చదివి పాఠశాల టాపర్ గా నిలిచాడు. ఈ సందర్భంగా మాలోతు రాజేష్ తన తమ్ముడు మాలోతు మురారి మంచి మార్కులతో ఉత్తీర్ణ సాధించినందుకు పాఠశాల యాజమాన్యాన్ని ఉపాధ్యాయులను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు.

# బీజేపీ గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం



ముధోల్, ఏప్రిల్30 (వుదయం ప్రతినిధి) ముధోల్ నియోజకవర్గంలోని ముధోల్, తానుర్, బాసర మండలాల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్, బీజేఎల్పీ నేత నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొని మాట్లాడారు. దేశ భవిష్యత్తు కోసం నరేంద్ర మోడీని మరోసారి ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్తల పని చేయాలని పిలుపునిచ్చారు. క్షేత్ర స్థాయిలో ప్రచార కార్యక్రమాలు విషయాలపై దిశానిర్దేశం చేశారు. ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమానికి సమాంతర ప్రాధాన్యత ఇస్తూ అత్యుత్తమమైన పాలన అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ ను గెలిపించాలని కోరారు. అనంతరం నియోజకవర్గంలోని పలు మండలాల్లోని గ్రామాల్లో పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు వివరించారు. ఇందులో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజు కుమార్ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిలాఫలకం వేశారు....?

## రోడ్డు పనులను మరిచారు....?
## -ఏజెన్సీ గ్రామాలలో రోడ్ల దుస్థితి.
## -పట్టించుకోని సంబంధిత అధికారులు.







బయ్యారం (వుదయం ప్రతినిధి)ఏప్రిల్ 30.బయ్యారం మండలంలో ఏజెన్సీ గ్రామాలను కలుపుతూ 2012లో అప్పటి ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు వెచ్చించి బీటీ రోడ్లు వేయడంతో ఆ రోడ్లు శిథిలావస్థకు చేరి స్థానికులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన తెలంగాణ ప్రభుత్వం 2022 సంవత్సరంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఐటీడీఏ నిధుల నుండి సోక్లా తండ నుండి బాలాజీ పేట మీదుగా గౌరారం మీదుగా వినోద నగర్ మోట్ల గూడెం గ్రామాలను కలుపుతూ గుడి మెల్ల వరకు బీటీ రోడ్డు రెన్యువల్ రోడ్డు మరమ్మతులకు సుమారుగా 6 కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి వెంకటరాంపురం జిపి పరిధిలోని షోక్లాతండలో అప్పటి మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ సత్యవతి రాథోడ్ చేతుల మీదుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి పనుల ప్రారంభించారు.సంబంధిత గుత్తేదారుడు పనులు దక్కించుకొని ఉన్న బీటీ రోడ్డును తొలగించి దానిపై కంకర పోసి వదిలేశారు ఆనాటి నుండి నేటి వరకు ఆయా గ్రామ ప్రజలు మండలానికి చేరుకోవాలంటే రాకపోకలలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆరోపిస్తున్నారు.ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే స్థానికులు రోజు నరకయాతన అనుభవిస్తూ తమ పనులు వెళ్లదీస్తున్నారు. నిత్యం గౌరారం వినోబా నగర్ మీదుగా జిల్లా కేంద్రానికి చేరుకోవాలంటే వాహనాలపై వెళుతున్న టు వీలర్ వాహనాలు ప్రయాణికులు కంకరపై జారిపడి అనేకమంది ప్రమాదాలకు గురి కావడం జరుగుతుంది, ఇంత జరుగుతున్న అధికారులు కానీ పర్యవేక్షకులు కానీ కన్నెత్తి చూడకుండా రోడ్డు పనులు చేసే సదర్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

శిలాఫలకంపై నేమ్ బోర్డు లేకుండా దర్శనం

వెంకట్రాంపురం జిపి లోని షోకిలా తండాలో చోక్లా తండ నుండి గుడిమల్ల బీటి రోడ్డు రెన్యువల్లో బాగంగా మరమ్మతుల కోసం వేసిన శిలాఫలకం మంత్రులు హడావుడిగా 2022 డిసెంబర్ 22న ఆవిష్కరించిన తరువాత అది కొంతకాలం నకే ఊడిపోయి శిలాఫలకంపై నేమ్ బోర్డు లేకుండానే పలువురికి దర్శనమిస్తుంది.

మీసాల రాంబాబు (వినోభనగరం)

వినోబనారం నుండి గౌరారం మీదుగా ముత్యాలమ్మ రోడ్ నుండి మహబూబాబాద్ జిల్లా కేంద్రం నకు వెళ్లాలంటే టూ వీలర్ వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నామని రాత్రి సమయాలలో అనేక ప్రమాదాల గురికావడం జరిగిందని, వెంటనే సంబంధిత అధికారులు రోడ్డు మరమ్మతులు చేపట్టి బీటి రోడ్డు వేయాలని వేడుకున్నారు. దీనిపై వివరణ కోసం ఐటీడీఏ ఏఈ శ్రీనివాస్ కు ఫోన్ చేయగా వారు స్పందించలేదు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ముధోల్ విద్యార్థుల ప్రభంజనం















ముధోల్, ఏప్రిల్30 (వుదయం ప్రతినిధి) మంగళవారం విడుదలైన పదవతరగతి పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రమైన ముధోల్ లోని ఆయా పాఠశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. రబింద్ర పాఠశాల విద్యార్థులు అత్యధికంగా 8 మంది 10 జిపిఏ సాధించారు. అంతే కాకుండా 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో దాదాపు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మహాత్మ జ్యోతిరావు ఫూలే పాఠశాల విద్యార్తులు దివ్య, మాధవి, ఐశ్వర్య 10 జిపిఏ సాధించారు. ఈ సందర్బంగా రబింద్ర పాఠశాల ప్రధానోపాధ్యాయులు అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం తమ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఉత్తమ ప్రతిభను చాటుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నతమైన స్థానాన్ని పోందెందుకు ప్రతి ఏటా పక్కా ప్రణాళికలతో నాణ్యమైన విద్యతో పాటు , విద్యార్థులకు నూతన ఒరవడులకు తట్టుకునేలా ఆధునిక విద్య ప్రమాణాలు అందిస్తున్నామని తెలిపారు. తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమన్నారు. రాబోయే రోజుల్లో సైతం తమ విద్యార్థులు అన్ని రంగాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో రబింద్ర పాఠశాల కరస్పాండంట్ రాజేందర్, బీసీ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు లవీన, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ జయకేతనం రాష్ట్ర స్థాయి లో 135 అత్యధిక 10 జి.పి.ఏ లు.









కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 30 (వుదయం) అత్యుత్తమ భోధన ద్వారా అగ్రశేణిలో ఫలితాలను సాధించవచ్చని మరియు ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయవచ్చు అని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనిటాట్స్ ప్రాంగణంలో 10వ తరగతి ఫలితాలలో అల్ఫోర్స్ గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్ కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ 10 జి.పి.ఏ. లు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి విజయోత్సవ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్ఫోర్స్ గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్ కు చెందిన అత్యధిక 135 మంది విద్యార్థులు 10 జి.పి.ఏ లను సాధించడం చాలా గొప్ప విషయమని తెలుపుతూ జిల్లాలో అగ్రగామిగా కొనసాగటం చాలా స్ఫూర్తిదాయకమని తెలుపుతూ మరియు అత్యుత్తమ ఫలితాలకు అల్ఫోర్స్ నిర్వచనమని చెప్పారు. 139 మంది విద్యార్థులు 9.8 జి.పి.ఏ సాధించారని మరియు 113 మంది విద్యార్థులు 9.7 జి.పి.ఏ లను సాధించారని తెలిపారు. 1140 మంది విద్యార్థులకు గాను 747 మంది విద్యార్థులు 9 జి.పి.ఏ ఆపై మార్కులు సాధించడం విశేషం. ఇటివల కాలంలో ప్రకటించిన ఇంటర్ మరియు ఐఐటి-జెఇఇ (మెయిన్) ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రస్థాయి ఉత్తమ మార్కులను మరియు వివిధ విభాగాల్లో ప్రశంసనీయ ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారని చెప్పారు. అత్యధిక స్థాయిలో 10 జి.పి.ఏ లు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తు విజేతలందరికి పుష్ప గుచ్ఛాలను అందజేసి మరియు అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని అకాక్షించారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహాన్ని అందిస్తున్న తల్లిదండ్రులకు మరియు విజయపరంపరను కొనసాగించడానికై ఆహర్నిశలు కృషిచేస్తున్న ఉపాధ్యాయులకు మరియు సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో శారదా విద్యాలయం విజయకేతనం.



పరకాల ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి):పరకాల పట్టణంలోని ప్రముఖ విద్యాలయమైనటువంటి శారదా విద్యాలయం విద్యార్థిని విద్యార్థులు ఎస్ఎస్సి పదవ తరగతి 2024 సంవత్సరం ఫలితాలలో విజయకేతనం ఎగురవేశారు. ఈ విజయ పరంపర ప్రవాహంలో పరకాల పట్టణంలోనే ప్రథమ స్థానంలో నిలిచి మందికి 100% ఉత్తీర్ణత సాధించారు. ఇందుకు గాను 10/10 జేపీ ఏ సాధించిన విద్యార్థిని బి. శితల్,9.8 జిపిఏ సాధించిన విద్యార్థులు ఐదుగురు 9.7 జిపిఏ సాధించిన విద్యార్థులు 10 మంది 9.0 ఆపై జిపిఏ సాధించిన విద్యార్థిని విద్యార్థులు 60 మందికి పైగా వున్నారు. ఈ సందర్భంగా శారదా విద్యాలయ ప్రిన్సిపల్ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యారంగంలో విజయ సాధనకు ముందడుగు శారద విద్యాలయం అని ఉత్తమ ఫలితాలు అందించిన ఉపాధ్యాయ బృందాన్ని మరియు విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.

# రిజర్వేషన్లపై ప్రధాని మోడీ స్పష్టమైన ప్రకటన చేయాలి

అంబర్‌పేట, ,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): : ప్రధాని నరేంద్ర మోడీ రిజర్వేషన్ల విధివిధానాలపై స్పష్టమైన ప్రకటన చేయాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి డిమాండ్ చేశారు. సోమవారం కాచిగూడలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్ల రద్దుపై రాష్ట్రంలోనూ, దేశంలోను చర్చ జరుగుతూ ఉందని పేర్కొన్నారు. రిజర్వేషన్లపై బీజేపి విధివిధానాలకు సంబంధించి వెంటనే ప్రకటన చేస్తే ఎన్నో అనుమానాలను పటాపంచలు చేసినట్లు అవుతుందని పేర్కొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే

కొడంగల్, ,ఏప్రిల్ 30(వుదయం ప్రతినిధి): వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని గడిసింగాపూర్ గ్రామంలో సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి తరపున ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.



# సినిమా



## వరలక్ష్మి శరత్‌కుమార్ శబరి నుంచి అలసిన ఊపిరి సాంగ్



కోలీవుడ్ బ్యూటీ వరలక్ష్మి శరత్‌కుమార్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న నటిస్తోన్న చిత్రం శబరి అనిల్ కట్జ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం మల్టీలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతోంది. ఇప్పటికే మేకర్స్ శబరి ప్రపంచాన్ని పరిచయం చేస్తూ రిలీజ్ చేసిన వీడియోలో వరలక్ష్మి శరత్‌కుమార్ బైక్‌పై స్టైలిష్ గా రైడ్ చేస్తున్న విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం నుంచి అలసిన ఊపిరి సాంగ్‌ను లాంఛ్ చేశాడు డైరెక్టర్ కరుణకుమార్. వరలక్ష్మి సోలో ట్రాక్ సినిమాకు హైలెట్‌గా నిలవనుందని విజువల్స్ చూస్తే అర్థమవుతోంది. ఈ సందర్భంగా కరుణకుమార్ మాట్లాడుతూ.. పాట లిరిక్స్, విజువల్ ప్రెజెంటేషన్ నాకు బాగా నచ్చాయి. సినిమాలో చూపించిన తల్లీ కూతుళ్ల సెంటిమెంట్ యూనివర్సల్ స్థాయిలో ఉంది. సినిమా కోసం టీమ్ తమ మనస్సు పెట్టి పనిచేసింది.

## మనసుకు గాయమైతే అలా చేయకండి



నమ్మినవాళ్లే మోసం చేస్తే ఏడుస్తూ ఉండకూడదని.. మనసుకు తగిలిన గాయాన్ని మనమే నయం చేసుకోవాలని అన్నారు డైరెక్టర్ పూరి జగన్నాథ్. కొన్నాళ్లుగా యూట్యూబ్ వేదికగా పూరి మ్యూజింగ్స్ పేరుతో అనేక అంశాలపై తనదైన ఆలోచనలను, అభిప్రాయాలను అభిమానులతో పంచుకుంటున్న సంగతి తెలిసిందే. పూరి మ్యూజింగ్స్ యూట్యూబ్ ఛానల్లో ఎప్పుడో ఏదోక అంశంపై మాట్లాడుతుంటారు పూరి. తాజాగా ప్రేమలో విఫలమైతే కోలుకోవడం.. నమ్మినవాళ్లే మోసం చేస్తే వీలైనంత త్వరగా కోలుకోవాలంటూ చెప్పుకొచ్చారు. “కొన్నిసార్లు శరీరానికి అనేక దెబ్బలు తగులుతాయి. ఏం జరిగినా వెంటనే మన బాడీ వాటిని తగ్గించేందుకు ప్రయత్నిస్తుంది. కొన్ని దెబ్బలు తగ్గడానికి చాలా రోజులు పడుతుంది. మరికొన్ని నయం కావడానికి వారాలు పట్టొచ్చు. కొన్ని చచ్చిపోతే కొత్తవి పుట్టుకోస్తాయి. అలాగే కొన్నిసార్లు మన గుండెకు దెబ్బలు తగులుతాయి. కన్నతండ్రి చనిపోవచ్చు. కష్టపడిదంతా గంగలో కలిసిపోవచ్చు. నమ్మినవాళ్లు మోసం చేయొచ్చు. వీటిని మనమే నయం చేసుకోవాలి. ఆ శక్తి మన చేతుల్లోనే ఉంది. ఏం జరిగినా.. ఎంత అనర్థం జరిగినా త్వరగా మాములు మనిషిగా మారాలి. మానసికంగా ధృఢంగా ఉండాలి. రోజులతరబడి ఏడుస్తూ ఉండకూడదు. ఎంత ఏడ్చినా ఉపయోగం లేనప్పుడు జరిగిన నష్టం భర్తీ కానప్పుడు ఎందుకు ఏడవాలి. ? వీలైనంత త్వరగా అందులోనుంచి బయటకు వచ్చేయ.. మనల్ని ఎవరూ ఓదార్చకూడదు.. ఎవరో సానుభూతి కోసం ఎప్పుడూ ఎదురుచూడొద్దు. మనకు మనమే ధైర్యం చెప్పుకొవాలి. కష్టం వచ్చినప్పుడు బాగా ఏడవండి.. కానీ ఆ వెంటనే పనిలో బిజీగా మారండి. ప్రేమలో విఫలమైన కొందరు మద్యానికి బానిసలవుతారు. దయచేసి అలా చేయకండి. ఎంత నష్టం వచ్చినా ఆ తర్వాత ఏం చేయాలో ఆలోచించాలి. ఎంతో కష్టం వచ్చినా ఒత్తిడిగా భావించొద్దు.

## ఐటం పాటకు నో చెప్పిన శ్రీలీల



కోలీవుడ్ టాప్ స్టార్స్‌లో ఒకరైన విజయ్ సినిమాలో అవకాశం అంటే ఏ హీరోయిన్ మాత్రం నో అంటుం ది. కానీ టాలీవుడ్ యువ హీరోయిన్ శ్రీలీల మాత్రం నో చెప్పేసింది. అందుకు కారణం లేకపోలేదు. వివరాల్లోకి వెళితే.. విజయ్ హీరోగా వెంకట్ ప్రభు దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ‘గోట్’. విజయ్ పొలిటికల్ ఎంట్రీ ఇస్తుండడంతో తన కెరీర్‌లో ఇదే చివరి చిత్రం అనే ప్రచారం జరుగుతోంది. దీంతో అంచనాలు ఓ స్థాయిలో ఉన్నాయి. ఇందులో స్పెషల్ సాంగ్ కోసం శ్రీలీలను సంప్రదించారట. అయితే ఈ ఆఫర్‌ను ఆమె సున్నితంగా తిరస్కరించిందట. అజిత్ సినిమా ‘గుడ్ బ్యాడ్ అగ్లీ’తో ఆమె కోలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతోంది. అదే టైమ్‌లో ఈ ఆఫర్ వచ్చింది. ఐటం సాంగ్‌తో ఎంట్రీ ఇవ్వడం కంటే హీరోయిన్‌గా కోలీవుడ్‌కు పరిచయం అవడం ఆమె కెరీర్ కు ప్లస్ అవుతుంది. అదీకాక గతంలో పలు ఇంటర్వ్యూస్ లో స్పెషల్ సాంగ్స్ చేయనని చెప్పిందామె. మరి అలాంటి పాటలు చేసే ఆసక్తి లేకనో, లేదా కెరీర్‌లో బెటర్‌మెంట్ కోసమో అనేది శ్రీలీలకే తెలియాలి. అయితే ధమాకా, గుంటూరు కారం లాంటి చిత్రాల్లో ఆమె డ్యాన్సులు చూసి స్పెషల్ సాంగ్‌లో ఆమెను ఊహించుకున్న తమిళ అభిమానులకు మాత్రం ప్రస్తుతానికి నిరాశ తప్పలేదు!

## పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌అల్లరి నరేష్ నటించిన అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ ‘ఆ ఒక్కటీ అడక్కు’. మల్లి అంకం దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మించారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్. మే 3న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో దర్శకుడు మల్లి మీడియాతో ముచ్చటించారు. ”ఆ ఒక్కటీ అడక్కు’ ఈ కథకు యాప్ట్ టైటిల్. ఈ టైటిల్ పెట్టాలనే ఆలోచన కూడా నరేష్‌దే. కేవలం టైటిల్ వరకే తీసుకున్నాం. ఈ కథకు, ఆ సినిమాకు సంబంధం లేదు. పెళ్లి చుట్టూ ఎలాంటి ఎమోషన్స్ వుంటాయి?, కొందరు ఆ ఎమోషన్స్‌ని ఎలా క్యాష్ చేసుకుంటారు? ఇలాంటి అంశాలని చాలా వినోదాత్మకంగా చూపిస్తూనే ఎమోషనల్ కనెక్ట్ అయ్యేలా ప్రెజెంట్ చేశాం. ఇందులో ఉండే కంటెంట్‌కి అందరూ కనెక్ట్ అయ్యేలా వుంటుంది. ఇది అందరినీ అలరించే మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. హీరోని పెళ్లి గురించి అందరూ అడుగుతున్నప్పుడు ఆయన సమాధానంగా చెప్పే మాట ‘ఆ ఒక్కటీ అడక్కు’. నిజానికి పెళ్లి గురించి అందరూ చాలా తేలిగ్గా అడిగేస్తారు కానీ.. తీసుకున్నవారు దాన్ని చాలా పెయిన్ ఫీల్ అవుతారు. ఆ కుటుంబంలో కూడా అదో బాధలా ఉంటుంది. ఇందులో ఆ ఎమోషన్‌ని వినోదాత్మకంగా చూపించే ప్రయత్నం చేశాం. ఇందులోని కామెడీ, ఎమోషన్ ఆడియన్స్‌ని హత్తుకునేలా ఉంటాయి. ఇందులో ప్రత్యేకంగా సందేశంలా ఉండదు. కానీ.. పెళ్లి ఎప్పుడు? అని అడగడం కన్నా మీ దగ్గర ఏదైనా మంచి సంబంధం ఉంటే చూసి పెట్టండనే ఆలోచనని రేకెత్తించేలా ఈ సినిమా ఉంటుంది. అలాగే పెళ్లి సంబంధాల విషయంలో ఎంత జాగ్రత్తగా ఉండాలో కూడా చూపించే సినిమా కూడా ఇది. నరేష్ ఫస్ట్ హాఫ్ విని ‘ఈ కథ మనం చేసేద్దాం’ అన్నారు. ఆయన క్యారెక్టరైజేషన్, పెర్ఫార్మెన్స్ ప్రేక్షకులని అద్భుతంగా అలరిస్తాయి. ఫారియా పాత్ర ఇందులో చాలా కీలకంగా వుంటుంది. కథ ఆమె పాత్ర ద్వారానే మలుపు తిరుగుతుంది. ఫరియాలో మంచి కామెడీ టైమింగ్ వుంది. ఇందులో తన పాత్రని చాలా అద్భుతంగా చేసింది’ అని చెప్పారు.




## ధర్మం కోసం యుద్ధం..

### ‘హరి హర వీరమల్లు’ నుంచి టీజర్ అప్‌డేట్

టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ ప్రస్తుతం ఏపీ ఎన్నికల బిజీలో ఉన్న విషయం తెలిసిందే. మే 13న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీతో పాటు లోక్ సభ ఎన్నికలు జరుగనుండగా.. ప్రచారంలో ఫుల్ బిజీగా గడుపుతున్నాడు. అయితే పవన్ ఎన్నికల కంటే ముందు బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టిన విషయం తెలిసిందే. ఇందులో ఒకటి హరిహర వీరమల్లు జాగర్లమూడి క్రిష్ణ (క్రిష్) దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న విషయం తెలిసిందే. ఏపీ ఎన్నికల అనంతరం మళ్లీ షూటింగ్‌లో జాయిన్ కానున్నాడు పవన్. అయితే చాలా రోజుల తర్వాత ఈ సినిమా నుంచి కొత్త అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమా టీజర్‌ను మే 02న ఉదయం 9 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలుపుతూ.. ధర్మం కోసం యుద్ధం! గురువారం 9 గంటలకు అంటూ చిత్రయూనిట్ రాసుకోచ్చింది. పవన్ కల్యాణ్ కెరీర్‌లోనే తొలిసారి పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో నటిస్తున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుందని ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# అమిత్ షా ఫేక్ వీడియో కేసులో అసోం కాంగ్రెస్ నాయకుడి అరెస్ట్...

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఫేక్ వీడియో కేసులో అసోం పోలీసులు ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ సోమవారం తెలిపారు. నిందితుడిని రితోమ్ సింగ్‌గా గుర్తించినట్లు చెప్పారు. అతను అసోం కాంగ్రెస్ యూనిట్ వార్ రూమ్ కో–ఆర్డినేటర్ అని పోలీసులు చెప్పినట్లు తెలిపారు. ఎడిట్ చేసిన వీడియోలు, అసభ్యకరమైన కంటెంట్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినట్లు రితోమ్ సింగ్‌పై పోలీసులు అభియోగాలు మోపారు. అమిత్ షా మతపరమైన రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెబితే ఆ ప్రకటనను పూర్తిగా రిజర్వేషన్లనే రద్దు చేస్తున్నట్లుగా వీడియోను ఎడిట్ చేశారు. తెలంగాణలో జరిగిన ఎన్నికల ర్యాలీ సందర్భంగా అమిత్ షా మతపరమైన రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించారు. మతపరమైనం ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేయడానికి తమ పార్టీ కట్టుబడి ఉందని బీజేపీ నేతలు చెబుతున్నారు. అమిత్ షా ఫేక్ వీడియోపై ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.



**తెలంగాణలో సీఎం రేవంత్ సహా వీరికి నోటీసులు**

అమిత్ షా ఫేక్ వీడియో కేసులో పోలీసులు దేశవ్యాప్తంగా 10 మంది కాంగ్రెస్ నాయకులకు సమన్లు జారీ చేశారు. ఇందులో ఆరుగురు తెలంగాణ నేతలు ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సోషల్ మీడియా ఇంఛార్జ్ మననె సతీష్, నవీన్, శివకుమార్, తస్లిమ్ తదితరులకు నోటీసులు జారీ చేశారు. పదిమందిలో అసోంకు చెందిన రితోమ్ సింగ్‌ను అరెస్ట్ చేశారు. మే 1న ఉదయం పదిన్నర గంటలకు ఫేక్ వీడియో పోస్ట్ చేసిన గాడ్జెట్, రికార్డ్ చేసిన గాడ్జెట్‌ను తీసుకొని రావాలని పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు.

**ఎఫ్ఐఆర్‌లో కీలక అంశాలు**

పోలీసుల ఎఫ్ఐఆర్‌లో కీలక అంశాలు ఉన్నాయి. అమిత్ షా ఫేక్ వీడియో కారణంగా మతసామరస్యం దెబ్బతినే అవకాశం ఉందని పోలీసులు పేర్కొన్నారు. శాంతిభద్రతల సమస్య తలెత్తవచ్చునని హెచ్చరించారు. ఒరిజినల్ వీడియోను మార్ఫింగ్ చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ పేర్లను జోడించినట్లు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ కోరుకుంటున్నది జరగనివ్వను

దేశంలో మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ యోచిస్తోందని... కాంగ్రెస్ కోరికను తాను నెరవేరబోనివ్వనని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ కు కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు మాత్రమే కావాలని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలు ప్రస్తుతం బీజేపీ వెంట ఉన్నాయని... అందుకే మైనార్టీలను ప్రసన్నం చేసుకునేందుకు మత రిజర్వేషన్ల గురించి మాట్లాడుతోందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల హక్కులను లాక్కునేందుకు కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం యత్నిస్తోందని అన్నారు. మన రాజ్యాంగం మతపరమైన రిజర్వేషన్లను అంగీకరించదని చెప్పారు. కర్ణాటకలో నిర్వహించిన ఓ సభలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ దురుద్దేశాలను ప్రజలు అర్థం చేసుకోవాలని మోదీ సూచించారు. అంబేద్కర్ ఇచ్చిన మీ హక్కును దోచుకునేందుకు కాంగ్రెస్ యత్నిస్తోందని చెప్పారు. పార్లమెంటులో ఎక్కువ మంది బీజేపీ ఎంపీలు ఎస్సీ, ఎస్టీ,



ఓబీసీ వర్గాలకు చెందిన వారే ఉన్నారని అన్నారు. ఈ ర్యాలీలో మాజీ సీఎం యెడియూరప్ప, బీజేపీ అభ్యర్థులు గడ్డి గౌడర్, రమేశ్ జిగజినగి కూడా పాల్గొన్నారు.

**టెక్ హబ్‌ను ట్యాంకర్ హబ్‌గా మార్చిన కాంగ్రెస్**

కర్నాటకలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నడపడం లేదని దోపిడీ ముఠాను నడుపుతోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మోదీ సోమవారం బాగల్కోట్‌లో ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు. టెక్ హబ్‌గా పేరొంది ప్రపంచంలోనే తనదైన ముద్ర వేసిన కర్నాటకను కాంగ్రెస్ ప్రభుత్వం ట్యాంకర్ హబ్‌గా మార్చిందని ఎద్దేవా చేశారు. 2జీ స్కామ్ తరహాలో కుంభకోణాలకు పాల్పడి జేబులు నింపుకోవాలని కాంగ్రెస్ పాలకులు కలలు కంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ దోచుకోవడం మినహా రాష్ట్ర ప్రజల మేలు కోసం చేసిందేమీ లేదని ప్రధాని మోదీ దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కనీసం వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితిలోకి కర్నాటక కాంగ్రెస్ సర్కార్ జారుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

## దీదీకి జస్ట్ రిలీఫ్



**న్యూఢిల్లీ :** పశ్చిమ బెంగాల్‌లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకాల కుంభకోణంపై కోల్‌కత్తా హైకోర్టు ఇటీవల సీబీఐ విచారణకు ఆదేశించింది. అయితే కోల్‌కత్తా హైకోర్టు జారీ చేసిన ఆదేశాలపై సుప్రీంకోర్టు సోమవారం స్టే విధించింది. దీంతో మమతా బెనర్జీ ప్రభుత్వానికి తాత్కాలిక ఊరట లభించినట్లు అయింది. దాదాపు 24 వేల మంది బోధన, బోధనేతర సిబ్బంది నియామకం కోసం.. 2016లో వెస్ట్ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్ పరీక్షలు నిర్వహించింది. ఈ పరీక్షలకు దాదాపు 23 లక్షల మంది హాజరయ్యారు. అయితే ఈ ఉద్యోగ నియామకాల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయంటూ.. పలువురు నిరుద్యోగులు కోల్‌కత్తా హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుపై హైకోర్టు విచారణ జరిపి.. ఈ మొత్తం నియామకాలను రద్దు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. ఈ మొత్తం వ్యవహారాన్ని సీబీఐతో విచారణ జరపాలని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది. అలాగే మూడు నెలల్లో నివేదిక అందజేయాలని సీబీఐకి ఈ సందర్భంగా హైకోర్టు సూచించింది. అంతేకాకుండా సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన పక్షం రోజుల్లో వెస్ట్ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్ ద్వారా నియామకాలు చేపట్టేందుకు కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని హైకోర్టు సూచించింది. దీంతో హైకోర్టు ఆదేశాలపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో తేల్చుకుంటామని ఆమె స్పష్టం చేసింది. ఆ క్రమంలో హైకోర్టు తీర్పు వెలువడిన 72 గంటలకే ఈ అంశంపై మమత ప్రభుత్వం సుప్రీంకోర్టు మెట్లెక్కింది. దీంతో ఈ అంశంపై సీబీఐ విచారణకు సుప్రీంకోర్టు స్టే విధించింది. దాంతో సీఎం మమతబెనర్జీకి కాస్తా ఉపశమనం లభించినట్లు అయింది.

## దేశంలో మార్పు కనిపిస్తోంది, కాంగ్రెస్, బీజేపీకి మధ్యే ప్రధాన పోటీ

**బిలాస్‌పూర్:** దేశవ్యాప్తంగా ప్రజల ఆలోచనల్లో మార్పు కనిపిస్తోందని ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ సచిన్ పైలట్ అన్నారు. ఈసారి ఛత్తీస్‌గఢ్ లో బీజేపీ కంటే కాంగ్రెస్ ఎక్కువ సీట్లు గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. "దేశ ప్రజల ఆలోచనల్లో మార్పు కనిపిస్తోంది. మేము వారికి (బీజేపీ) రెండుసార్లు ప్రభుత్వం ఏర్పాటుకు పూర్తి మెజారిటీ ఇచ్చినప్పటికీ ఇచ్చిన హామీలను నిలుపుకోలేదని ప్రజలు చెబుతున్నారు. అన్ని రాష్ట్రాల్లో ఈ మార్పు కనిపిస్తోంది. పోటీ ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉండబోతోంది. ముఖ్యంగా నార్త్ ఇండియాలో ఈ పోటీ ఎక్కువగా ఉంది. ఇక్కడ (ఛత్తీస్‌గఢ్) బీజేపీ కంటే కాంగ్రెస్ ఎక్కువ సీట్లు గెలుచుకుంటుందని కచ్చితంగా చెప్పగలను" అని సోమవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ పైలట్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఛత్తీస్‌గఢ్‌లో ఎప్పుడూ మెజారిటీ సీట్లు తెచ్చుకోలేదని, అయితే ఈసారి అభ్యర్థుల ఎంపిక, ప్రచారం, మేనిఫెస్టో, వ్యూహాలు



కాంగ్రెస్‌కు పాజిటివ్ ఫలితాలను ఇవ్వనున్నాయని, కాంగ్రెస్ కార్యకర్తలు సైతం ఫలితాలపై ఎంతో ఉత్సుకతతో ఉన్నారని తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లో 11 లోక్‌సభ స్థానాల్లో మూడు విడతల్లో పోలింగ్ జరుగుతోంది. రెండో విడతలో రికార్డు స్థాయిలో 76.24 శాతం పోలింగ్ నమోదైంది. మూడో విడత పోలింగ్ మే 7న జరుగనుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 9 సీట్లు బీజేపీ గెలుచుకోగా, కాంగ్రెస్ 2 స్థానాల్లో గెలుపొందింది.

## కేజ్రీవాల్ అరెస్ట్‌తో ఆప్ ప్రభుత్వం స్తంభించింది

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు అనంతరం ఆప్ ప్రభుత్వం స్తంభించిందని ఢిల్లీ హైకోర్ట్ వ్యాఖ్యానించింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు పున:ప్రారంభానికి సిద్ధమవుతున్నా ఎలాంటి సదుపాయాలు లేవని, పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీకి ఇంకా చర్యలు తీసుకోలేదంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్య చేసింది. దేశ రాజధాని ఢిల్లీకి సీఎం అంటే నామమాత్రంగా ఉండడం కాదని, 24 గంటలపాటు అందుబాటులో ఉండాల్సిన అత్యంత ముఖ్యమైన పదవి అని పేర్కొంది. సీఎం అందుబాటులో లేని కారణంగా పిల్లలకు ఉచిత పాఠ్య పుస్తకాలు, మెటీరియల్, యూనిఫామ్‌లను దూరం చేయడం తగదని హైకోర్ట్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. దేశ ప్రయోజనాలు, ప్రజాప్రయోజనాల దృష్ట్యా సీఎం పదవిలో ఉన్న వ్యక్తి ఎక్కువ కాలం అజ్ఞాతంలో ఉండకూడదని ఢిల్లీ హైకోర్ట్ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరాలతో



కూడిన బెంచ్ వ్యాఖ్యానించింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు తాము ఏదైనా ఆర్థిక వనరుల సాయం చేయాలంటే అందుకు ముఖ్యమంత్రి సమ్మతి అవసరమని ఢిల్లీ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సౌరభ్ భరద్వాజ్ చెప్పడంతో కోర్టు ఈ మేరకు స్పందించింది. ముఖ్యమంత్రి అరెస్టు అనంతరం ఢిల్లీ ప్రభుత్వం నిలిచిపోయిందని పేర్కొంది. కాగా పరిపాలనాపరమైన అడ్డంకుల కారణంగా విద్యా సంవత్సరం ప్రారంభంలో దాదాపు రెండు లక్షల మంది విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేవని, పుస్తకాలు, యూనిఫామ్స్ ఇంకా పాఠశాలలకు చేరలేదంటూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై ఏప్రిల్ 26న విచారణ ఆరంభమైంది. ఆ రోజు కూడా కేజ్రీవాల్‌పై కోర్టు మండిపడింది. జైలులో ఉండి కూడా రాజీనామా చేయకపోవడంపై స్పందిస్తూ.. కేజ్రీవాల్‌కు దేశ ప్రయోజనాల కంటే స్వార్థ ప్రయోజనాలే ఎక్కువని తీవ్రంగా విమర్శించిన విషయం తెలిసిందే.

# కొలీజియాన్ని సవాల్ చేస్తూ 'సుప్రీం'లో పిటిషన్..

న్యాయమూర్తుల నియామకానికి సంబంధించిన కొలీజియం వ్యవస్థపై దాఖలైన పిటిషన్‌ను జాబితా చేసేందుకు సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. కొలీజియం వ్యవస్థను రద్దు చేయాలని కోరుతూ న్యాయవాది మాథ్యూస్ జే నెడుంపర దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు పరిశీలించేందుకు నిరాకరించింది. కొలీజియం వ్యవస్థను రద్దు చేయాలంటూ తాను దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారణకు లిస్ట్ చేయాలని న్యాయవాది మాథ్యూస్ కోర్టును కోరారు. తాను చాలాసార్లు ఈ విషయంపై ప్రస్తావించానని.. రిజిస్ట్రీన పిటిషన్‌ను తిరస్కరించిందని.. విచారణకు జాబితా చేయలేదని కోర్టుకు తెలిపారు. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను విచారించింది. సీజేఐ స్పందిస్తూ.. 'రాజ్యాంగ ధర్మాసనం ఏదైనా విషయంపై తీర్పు ఇచ్చిన తర్వాత ఆర్టికల్ 32 ప్రకారం పిటిషన్ విచారించడం సాధ్యం కాదని రిజిస్ట్రీ తెలిపారు.



చెప్పారన్నారు. రిజిస్ట్రార్ ఆర్డర్‌కు వ్యతిరేకంగా ఇతర పరిష్కారాలు ఉన్నాయని.. అదే సమయంలో నేషనల్ జ్యుడీషియల్ అపాయింట్‌మెంట్స్ కమిషన్ (%చీజీూజ%) నిర్ణయంపై రివ్యూ పిటిషన్‌ను ఛాంబర్‌లో తిరస్కరించినట్లు న్యాయవాది

## భారత్ - బంగ్లా సరిహద్దుల్లో హెరాయిన్ సీజ్..!



లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఎస్‌ఎఫ్ సౌత్ బెంగాల్ ఫ్రాంటియర్ భారత్–బంగ్లాదేశ్ అంతర్జాతీయ సరిహద్దుపై నిఘా పెంచింది. ముర్షిదాబాద్ జిల్లా అంతర్జాతీయ సరిహద్దు వద్ద బోర్డర్ పోస్ట్ డీఎంసీ, 149వ కార్ప్స్ 2.2 కిలోల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నది. స్మగ్లర్లు భారత్ నుంచి బంగ్లాదేశ్‌కు స్మగ్లింగ్ చేయాలని ప్రణాళిక రూపొందించగా.. భగ్నం చేశారు. పట్టుబడి హెరాయిన్ విలువ మార్కెట్‌లో రూ.2.2కోట్ల విలువ ఉంటుందని అధికారులు తెలిపారు. ఆదివారం సాయంత్రం 5.15 గంటల ప్రాంతంలో ప్లాస్టిక్ బ్యాగులతో సరిహద్దుకు సమీపంలో వచ్చిన ముగ్గురు స్మగ్లర్లను సైనికులు గమనించారు. సైనికులను గమనించిన స్మగ్లర్లు ప్యాకెట్లను బంగ్లాదేశ్ సరిహద్దుల్లోకి విసిరేందుకు ప్రయత్నించారు. అవి భారత భూభాగంలోనే పడిపోయాయి. చీకటి కావడంతో మొక్కజొన్న పంట సమీపంలో ఉండడంలో అందులోకి దూరి స్మగ్లర్లు తప్పించుకున్నారు. అనంతరం సంఘటనా స్థలంలో సైన్యం తనిఖీలు నిర్వహించింది. పసుపు రంగు ప్లాస్టిక్ తాడుతో కట్టిన తెలుపు, ఎరుపు రంగు ప్లాస్టిక్ సంచుల్లో తెల్లటి పౌడర్ లభించింది. స్వాధీనం చేసుకున్న పౌడర్‌ను పరీక్షించగా హెరాయిన్‌గా తేలింది. హెరాయిన్‌ను లాల్‌గోలా పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు.

## విపక్ష ఇండియా కూటమి గెలిస్తే ఏడాదికో ప్రధాని

విపక్ష ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఏడాదికి ఓ ప్రధాని ఫార్ములా తెరపైకి వస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా హెచ్చరించారు. ఏడాదికి ఓ ప్రధాని పాలనా పగ్గాలు చేపట్టాలనే ఇండియా కూటమి ఆలోచన వాస్తవంగా సాధ్యమవుతుందా అని ఆయన ప్రశ్నించారు. బిహార్‌లోని జన్వార్‌పూర్‌లో సోమవారం జరిగిన ర్యాలీని ఉద్దేశించి అమిత్ షా ప్రసంగించారు. విపక్ష ఇండియా కూటమి విజయం సాధిస్తే దేశ ప్రధాని ఎవరని నిలదీశారు. వారికి అసలు దీటైన నాయకులు ఉన్నారా అని ప్రశ్నించారు. దేశ ప్రధానిగా లాలూ ప్రసాద్ అధికార పగ్గాలు చేపడతారా..? మమతా బెనర్జీ ప్రధాని అవుతారా..? స్టాలిన్ కీలక పదవిని చేపడతారా..? అని అమిత్ షా ప్రశ్నించారు. రాహుల్ బాబా తానే ప్రధాని అవుతారా అని నిలదీశారు. విపక్ష కూటమి గెలిస్తే ఏడాదికి ఒకరు ప్రధాని అవుతారని ఎద్దేవా చేశారు. ఒక ఏడాది శరద్ పవార్ ప్రధాని అయితే మరో ఏడాది లాలూ, మరో ఏడాది మమతా బెనర్జీ, ఓ ఏడాది స్టాలిన్ ఇక పదవీ కాలం మిగిలితే రాహుల్ ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. దేశాన్ని ఇలా నడపడం మంచిదేనా అని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థిని వెల్లడించలేదని అన్నారు.

## హేమంత్ సోరేన్‌ను కుట్రపూరితంగా అరెస్ట్ చేశారు : కల్పనా సోరేన్

గండే అసెంబ్లీ ఉప ఎన్నికల్లో జేఎంఎం అభ్యర్థిగా బరిలో దిగిన జార?ండ్ మాజీ సీఎం హేమంత్ సోరేన్ భార్య కల్పనా సోరేన్ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. జార?ండ్ గురించి మాట్లాడే ముందు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.



హేమంత్ సోరేన్ సీఎంగా తన పదవీకాలాన్ని పూర్తి చేయలేదని, ఐదేండ్ల పదవీకాలం పూర్తిచేస్తే ఆయనను రాబోయే పాతికేండ్ల వరకూ ఎవరూ టచ్ చేయలేరనే విషయం బీజేపీకి తెలుసని ఆమె పేర్కొన్నారు. హేమంత్ సోరేన్‌ను కుట్రపూరితంగా కాషాయ పాలకులు అరెస్ట్ చేశారని కల్పనా సోరేన్ ఆరోపించారు. జార?ండ్ ప్రజలు బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. విపక్ష ఇండియా కూటమి ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## దేశంలో ఎయిర్ పోర్ట్‌లకు బాంబు బెదిరింపులు



**న్యూఢిల్లీ :** ఓ వైపు సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. మరోవైపు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. అలాంటి వేళ.. దేశంలోని పలు విమానాశ్రయాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. సోమవారం జైపూర్, కాన్పూర్, గోవా ఎయిర్‌పోర్టుల్లో బాంబులు పెట్టినట్లు.. ఎయిర్ పోర్ట్ సంబంధిత ఉన్నతాధికారులకు ఈ మెయిల్ వచ్చింది. దీంతో ఎయిర్ పోర్ట్ భద్రత సిబ్బంది అప్రమత్తమై.. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దాంతో ఎయిర్ పోర్ట్‌లో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. అలాగే బాంబ్ డిస్పొజబుల్ స్వాడ్‌తోపాటు జాగిలాలను సైతం రంగంలోకి దింపారు. అయితే ఈ బాంబు బెదిరింపులు నకిలీవి అయి ఉంటాయని పోలీసులు భావిస్తున్నారు. ఆ క్రమంలో ఈ మెయిల్ ఎక్కడ నుంచి వచ్చిందనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇక ఎయిర్ పోర్ట్‌ల వద్ద భద్రతను మరింత పెంచారు. మరోవైపు ఏప్రిల్ 26వ తేదీన జైపూర్ ఎయిర్‌పోర్ట్ ఎంట్రన్స్‌లో బాంబు పెట్టామంటూ ఎయిర్ పోర్ట్ ఉన్నతాధికారులకు పోన్ కాల్స్ అందాయి. దాంతో ఎయిర్ పోర్టులో భద్రతను కట్టుదిట్టం చేసి.. క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఎక్కడ ఏమి లేక పోవడంతో.. వచ్చిన ఫోన్ కాల్ నకిలీదని పోలీసులు నిర్ధారించారు.

## మోదీపై అనర్హత పిటిషన్‌ను తోసిపుచ్చిన ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ:** ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పై ఆరేళ్ల పాటు అనర్హత వేటు (%ణఱంనబఖశ్రీఱటఱఅఝఅశీఅ%) వేయాలంటూ దాఖలైన ఓ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు సోమవారంనాడు తోసిపుచ్చింది. పిటిషన్ ఏమాత్రం విచారణకు అర్హమైనది కాదంటూ తీర్పునిచ్చింది. ప్రధాన మంత్రి ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని ఫిలిబిత్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ 'భగవంతుడు, ఆరాధానా స్థలాలు' పేరుతో ఓట్లు అడిగారని, ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడం కిందకే వస్తుందని పిటిషనర్ వాదించారు. అయితే, ఈ వాదనలో పసలేదని, విచారణకు యోగ్యం కాదని జస్టిస్ సచిన్ దత్తా ధర్మాసనం తన తీర్పులో స్పష్టం చేసింది. పిటిషనర్ అభ్యర్థన ఇంకా ఎన్నికల కమిషనల్ పరిశీలనలో ఉన్నప్పుడు కోర్టును ఆశ్రయించడం సరికాదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఎంసీసీ ఉల్లంఘనకు పాల్పడినట్టు ముందుగానే పిటిషనర్ ఒక నిర్ణయానికి రావడం పూర్తిగా అనుచితమని కోర్టు అభిప్రాయ పడింది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.